


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 239 | శనివారం 05 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3


## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం: జగన్



## కేరళలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్

### అమృతపురిలో 'అమ్మ' ఆశీర్వాదం



కొల్లం జిల్లాలోని అమృతపురి ఆశ్రమం సందర్శన
మాతా అమృతానందమయి ఆశీస్సులు అందుకున్న లోకేశ్
ఆశ్రమంలోని అమృత విశ్వ విద్యాపీఠాన్ని పరిశీలించిన వైనం
ఈ పర్యటన వ్యక్తిగతమని, అధికారికం కాదని సమాచారం

# కంచుకోట శ్రీశైలంలో పురపాలక పట్టు ఏ పార్టీది అధికారం ?




-టిడిపి జనసేన బిజెపి పార్టీ నేతలు ఉత్సాహం
-శ్రీశైలంలో కనిపించని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం
-త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు నేతలు సిద్ధమా
-పురపాలక సంఘం, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల కసరత్తులో ప్రజా పాలకులు
-అధికారం ప్రతిపక్ష పార్టీల నేతలతో ప్రజల ఓటు బ్యాంకు ఎవరికి
-రాజ్యాంగబద్ధంగానే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజా నేతలు సిద్ధం

2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు కూటమి పాలనలో జనసేన బిజెపి టిడిపి, పార్టీ నేతలు సిద్ధమవుతున్నారా..! నువ్వా నేనా అంటూ ఎన్నికల్లో పోటీ తత్వం జరుగుతుందా లేక రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహిం చేందుకు పాలకులు నేతలు సిద్ధంగా ఉన్నారా అనే విషయాలు తెలియాల్సి ఉంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగే ఎన్నికలకు వైసిపి టిడిపి జనసేన బిజెపి పార్టీల మధ్యలో హోరాహోరీగా ఎన్నికలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి ఈ నేపథ్యంలోనే నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం లో కంచుకోటలో పురపాలక పట్టు ఏ పార్టీకి దక్కుతుందో అంటూ ప్రజల్లో చర్చ నీ అంశం ప్రారంభమైంది మరోవైపు కంచుకోట కాంగ్రెస్ పార్టీకి నిలయంగా ఉన్న శ్రీశైలం నియోజకవర్గం ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కనుచూపుమేరా కనిపించడం లేదు ఈ పార్టీ స్థానిక సంస్థ ఎన్నికలలో గ్రామ సర్పంచులు పురపాలక సంఘం వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిల స్థానాలలో పోటీకి అభ్యర్థులు నిలుస్తారా అనే విషయం నేటికీ అలాగే నిలిచింది

## సరికొత్తగా హస్త కళలు



ఆధునిక డిజైన్లతో సంస్కృతీ - సంప్రదాయల కళారూపాలు - కళారూపాల తయారీలో 770 మంది కళారులకు శిక్షణ - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహణ - రూ.1.35 కోట్లు విడుదల చేసిన కేంద్రం - క్లస్టర్ల వారీగా శిక్షణ కార్యక్రమాలు - 200 మందికి శిక్షణతో పాటు - టూల్ కిట్ల అందజేస్తాం

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



# ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు..



## అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!

మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్
డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ
భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు
500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం
భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్

2లో

# కేబినెట్‌లోకి రాములమ్మ..!?



## మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు సుముఖంగా ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం!

తెలంగాణ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో ఆమె స్థానంలో మరో మహిళా నేతను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశంపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సినీ నటి విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. ఆమె మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు జరుపుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో సీతక్క ఒక్కరే మహిళా మంత్రిగా ఉన్నారు. దీంతో సురేఖ స్థానంలో మరో మహిళా నేతకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరఫున పలువురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ..విజయశాంతికిఅవకాశంఇవ్వాలనేఆలోచనరాష్ట్ర నాయకత్వంలో ఉన్నట్లు తెలుస్తోంది.

## డిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

### జలదిగ్బంధంలోఎయిర్‌పోర్ట్



దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా

# నెల్లూరు సర్వేపల్లి కాలువ కట్టవాసుల 60 ఏళ్ల నిరీక్షణకు తెర

నెల్లూరు సర్వేపల్లి కాలువ కట్టవాసులకు ఇళ్ల పట్టాల మంజూరు
60 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం
1,215 పేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా కేబినెట్ నిర్ణయం
మంత్రి నారాయణ చొరవతో సీఎం చంద్రబాబు ఆమోదం
త్వరలో సీఎం చేతుల మీదుగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు



## రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే: పవన్ కల్యాణ్

పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్లు
రాజమండ్రి కాలుష్యంలో సగం ఆ పరిశ్రమ వల్లేనన్న పవన్
పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
కోర్టు కేసులను వేగవంతం చేయాలని న్యాయవాదులకు ఆదేశాలు
స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందుకెళతామన్న ప్రభుత్వం



రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (ఏపీఎల్) తీరుపై రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తూ, మరోవైపు గోదావరి నదిని తీవ్రంగా కలుషితం చేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. రాజమండ్రిలో సగం కాలుష్యానికి ఈ కంపెనీయే కారణమని ఆరోపించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిశ్రమ

# కొండా సురేఖను తొలగించారు.. పొంగులేటి సంగతి ఏమిటి?

### బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు

తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్



# సరికొత్తగా హస్త కళలు

మారుతున్న అభిరుచులు, హస్త కళలకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హస్త కళాకారులకు మెరుగైన జీవనం, ఆర్థిక భరోసా కలిగించేలా చర్యలు చేపట్టాయి. హస్త కళారూపాల తయారీలో మరింత ప్రావీణ్యం పెంపొందించడంతో పాటు ఆధునిక డిజైన్ల తయారీలో శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.1.35 కోట్లను వెచ్చించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళారూపాలను తయారు చేస్తున్న 770 మంది హస్త కళాకారులకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టనుంది. ఇందుకోసం శిక్షణా కార్యక్రమాలు ఆయా కళారూపాలను బట్టి నెల, రెండు నెలల పాటు ఇవ్వనున్నారని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన జారీ చేసింది. రాష్ట్రంలో చేతివృత్తులకు అండగా నిలవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడంతో పాటు చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇప్పుడు హస్త కళాకారులకు కూడా ఆర్థిక భరోసా కలిగేలా ఆయా కళారూపాల తయారీలో మెరుగైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటోందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ప్రఖ్యాతిగాంచిన హస్త కళారూపాలను తయారీ చేస్తున్న కళాకారులను గుర్తించి మారుతున్న అభిరుచులకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలని రెండు ప్రభుత్వాలు నిర్ణయించాయన్నారు. ఈ శిక్షణల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రూ.1,35,16,314లను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ.1.01 కోటి నిధులు మంజూరయ్యాయన్నారు. రాష్ట్రంలో ఆయా క్లస్టర్లలో ఉన్న హస్త కళాకారులకు రెండు విధాలుగా శిక్షణివ్వనున్నట్లు వెల్లడించారు. గురు-శిష్యహస్త శిల్ప్ ప్రశిక్షణ్(జీహెచ్పీపీ), డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) ద్వారా నెల, రెండు నెలల శిక్షణ ఇవ్వనున్నామన్నారు. గురు-శిష్య హస్త శిల్ప్ ప్రశిక్షణ్(జీహెచ్పీపీ) రెండు నెలలు, డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) నెల రోజుల పాటు శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ)లోని కొయ్యబొమ్మల తయారీకి కూడా రెండు నెలల పాటు ఇవ్వనున్నామన్నారు.

**200 మందికి శిక్షణతో పాటు పనిముట్లు**

గురు-శిష్యహస్త శిల్ప్ ప్రశిక్షణ్(జీహెచ్పీపీ) శిక్షణ కార్యక్రమంలో భాగంగా చెక్క బ్లాక్ తయారీ, కలంకారి బ్లాక్ ప్రింటింగ్, దుర్గి రాతి శిల్పం, అగరుబత్తి తయారీ, తాటి ఆకుల కళ, కొబ్బరి చిప్పల కళ, శ్రీకాళహస్తి కలంకారి వంటి హస్తకళలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) ద్వారా చెక్క శిల్పం, టెర్రకోట బొమ్మలు, లేస్/హ్యాండ్‌మేడ్ నిటెడ్ గూడ్స్, అల్లగడ్డ రాతి శిల్పం, శ్రీకాళహస్తి కలంకారి, వెదురు-చెరకు కళలు, సవర గిరిజన చిత్రకళ, బొబ్బిలి వీణ, ఇమిటేషన్ జ్యువెలరీ తదితర కళారూపాల తయారీపై మరో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. వారిలో అనంతపురం, పల్నాడు, అనకాపల్లి క్లస్టర్లకు చెందిన 50 మంది చొప్పున 200 మంది అరటి ఫైబర్, చెరకు-వెదురు, వుడ్ టర్నింగ్, ల్యాకర్‌వేర్, దుర్గి రాతి శిల్ప కళాకారులకు శిక్షణతో పాటు ఇంప్రూవుడ్ టూల్ కిట్ డిస్ట్రిబ్యూషన్ ప్రొగ్రామ్(ఐటీడీపీ) ద్వారా పనిముట్లు పంపిణీ చేయనున్నామన్నారు. ఈశిక్షణా కార్యక్రమాలు కృష్ణా, గుంటూరు, ఎన్‌టీఆర్, అనకాపల్లి, డా. బీఆర్. అంబేద్కర్ కోనసీమ, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, తూర్పు గోదావరి, నంద్యాల, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, అనంతపురం, పల్నాడు తదితర జిల్లాల్లోని కళాకారులకు ఉపయోగపడనున్నాయని మంత్రి తెలిపారు.

**కళాకారుల ఆదాయం పెంపే లక్ష్యం** ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ హస్తకళలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు, కళాకారుల ఆదాయాన్ని పెంచడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. సంప్రదాయ కళలను కాపాడుతూ ఆధునిక డిజైన్లు, మెరుగైన శిక్షణ, నాణ్యమైన పనిముట్లు అందించడం ద్వారా హస్తకళాకారులకు ఆర్థికంగా మరింత వెన్నుదన్నుగా ఉండేలా ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. త్వరలోనే ఈ శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు వెల్లడించనున్నామని మంత్రి సవిత తెలిపారు.

## కేరళలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం కేరళలో పర్యటించారు. కొల్లం జిల్లాలోని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రమైన మాతా అమృతానందమయి (అమ్మ) ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మను దర్శించుకుని ఆమె ఆశీస్సులు అందుకున్నారు. ఇది పూర్తిగా లోకేశ్ వ్యక్తిగత పర్యటన అని, అధికారిక కార్యక్రమం కాదని తెలుస్తోంది. అమృతపురిగా ప్రసిద్ధి చెందిన ఈ ఆశ్రమంలో లోకేశ్ దాదాపు మూడు గంటల పాటు గడిపారు. ఆశ్రమ ప్రాంగణంలో ఉన్న కాళీమాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మను కలుసుకుని ఆశీర్వాదం పొందారు. ఆశ్రమంలోని గజరాజులకు పండ్లు అందించారు. ఈ పర్యటన తనకు ఎంతో ఆధ్యాత్మిక సంతృప్తినిచ్చిందని లోకేశ్ పేర్కొన్నారు. తన పర్యటనకు సంబంధించిన వివరాలను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా లోకేశ్ అక్కడి విద్యాసంస్థలను కూడా పరిశీలించారు. ఆశ్రమం ఆధ్వర్యంలో నడుస్తున్న అమృత విశ్వ విద్యాపీఠంతో పాటు, అమృత ఆయుర్వేద కళాశాలను ఆయన సందర్శించారు. అక్కడి విద్యాబోధన, మౌలిక సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏపీ విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యాపీఠాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి.ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## కంచుకోట శ్రీశైలంలో పురపాలక పట్టు ఏ పార్టీది అధికారం ?

నాలుగు పార్టీల మధ్యలో జరిగే రాజకీయంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి అప్పుడే ప్రారంభమైందని చెప్ప వచ్చు శ్రీశైలం నియోజకవర్గం లో గ్రామ సర్పం చులలో రిజర్వేషన్ల ప్రకారం గా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో రిజర్వేషన్లు ఉంటాయి అంటూ కార్యకర్తల్లో నేతల్లో సందేహాలు మొదలయ్యాయి ఇదిలా ఉంటే పురపాలక సంఘంలో 32 వార్డులు పునర్విభజన జరగడంతో ఏ ఓటరు ఏ వార్డులోకి వెళ్ళాడు అనే విషయం వార్డు ప్రజలకు నేటికీ అర్థం కావడం లేదు సర్ ఓటర్ జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా లేక పాత ఓటర్ జాబితా ప్రకారంగానే పురపాలక సంఘం గ్రామపంచాయతీ జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు నిర్వహిస్తారని విషయం తెలియాల్సి ఉంది ఒకవైపు కూటమి నేతలు పురపాలక ఎన్నికలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఓటర్ లిస్ట్ జాబితా నేతలను సందిగ్ధంలో పడేసింది త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో శ్రీశైలం నియోజకవర్గం లో వైసిపి టిడిపి బిజెపి జనసేన పార్టీల మధ్యలో హోరాహోరీగా ఎన్నికల కొనసాగే విధంగా ఆయా పార్టీ ప్రతినిధులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు కంచుకోట కాంగ్రెస్ పార్టీకి శ్రీశైలం నియోజకవర్గం లో కనుచూపుమేరా నాయకత్వం కనిపించడం లేదు ఒక పార్టీ క్యాడర్ కోసం పనిచేస్తుంటే మరో పార్టీ నేతల ఉనికి కోసం పాటుపడుతున్నారు మరి కొన్ని పార్టీలకు నాయకత్వం లేక తెరమీద మేమున్నామంటూ ప్రజల్లో జెండాలు పట్టుకొని తిరుగుతున్నారు పురపాలక సంఘం పోరులో కీలకంగా జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ పీఠం దక్కించుకుంటుందని ప్రజల్లో ఉత్కంఠ గా చర్చలు ఇప్పటినుంచే కొనసాగుతున్నాయి నాలుగు పార్టీలలో జరిగే అసంతృప్తి రాజకీయాలను నేతలు ముందుగానే పసి కడతారా లేక ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మాకేమని వదిలేస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం

## ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు..

జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

**భారత స్థిరత్వం కీలకం** భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు.

**రక్షణ బంధం మరింత బలోపేతం** భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు.

**వరుస పర్యటనలతో బంధం బలోపేతం** అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

## నెల్లూరు సర్వేపల్లి కాలువ కట్టవాసుల 60 ఏళ్ల నిరీక్షణకు తెర

నెల్లూరు నగరంలో ఆరు దశాబ్దాలుగా నలుగుతున్న తీవ్రమైన సమస్యకు ఏపీప్రభుత్వం పరిష్కారం చూపింది. సర్వేపల్లి కాలువ కట్టపై నివసిస్తున్న సుమారు 1,215 నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస హక్కు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దశాబ్దాల తరబడి అభద్రతాభావంతో జీవిస్తున్న పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

**ఏళ్ల తరబడి ఎదురుచూపులు..** గత 60 ఏళ్లుగా సర్వేపల్లి కాలువ కట్టపై వేలాది మంది నిరుపేదలు నివాసముంటున్నారు. అయితే, ఆ స్థలాలకు వారికి చట్టబద్ధమైన హక్కులు లేవు. కాలువ పోరంబోకు భూమి కావడంతో, ఎప్పుడు తమ నివాసాలు ఖాళీ చేయిస్తారోనన్న భయంతోనే వారు జీవనం సాగిస్తున్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు పట్టాలు ఇస్తామని హామీలు ఇచ్చినా, అవి కార్యరూపం దాల్చలేదు. దీంతో అక్కడి ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

**మంత్రి నారాయణ చొరవతో పరిష్కారం..** ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారాయణ, ఈ దీర్ఘకాలిక సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాలువ కట్ట వాసుల ఇబ్బందులను, వారి ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఇటీవల భగత్ సింగ్ కాలనీ వాసుల సమస్యను పరిష్కరించిన స్ఫూర్తితో, ఈ అంశాన్ని కూడా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, మొత్తం 62.70 ఎకరాల భూమిలో 22.31 ఎకరాలను కెనాల్ పోరంబోకు నుంచి 'ఏడబ్ల్యూ డ్రై'గా వర్గీకరణ మార్చేందుకు ఆమోదం తెలిపారు. ఈ ప్రక్రియలో కాలువ నిర్వహణ హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ నిర్ణయంతో 1,215 కుటుంబాలకు అధికారికంగా ఇళ్ల పట్టాలు పొందేందుకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ నిర్ణయం పట్ల మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. 60 ఏళ్ల కలను నిజం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. కేబినెట్ నిర్ణయంతో సర్వేపల్లి కాలువ కట్ట వాసులు సంబరాలు చేసుకుంటున్నారు. తమ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే: పవన్ కల్యాణ్

కార్యకలాపాలను నిలిపివేయడం దగ్గర నుంచి లైసెన్సు రద్దు వరకు ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసి, తక్షణమే చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు.

**పుష్కర కాలంగా పన్ను ఎగవేత** 2016 నుంచి కాతేరు గ్రామ పంచాయతీకి గానీ, రాజమండ్రి నగరపాలక సంస్థకు గానీ ఆంధ్ర పేపర్ మిల్లు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. స్థానిక సంస్థలకు సుమారు రూ. 21.34 కోట్ల మేర పన్నులు బకాయిపడిందని ఆయన తెలిపారు. పన్ను చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేసిన ప్రతిసారీ, యాజమాన్యం కోర్టులను ఆశ్రయించి జాప్యం చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా సొంతంగా పన్ను మినహాయింపు ఇచ్చుకున్నారా? అని ఆయన నిలదీశారు.

**గోదావరిని కమ్మేస్తున్న కాలుష్యం** అధికారిక గణాంకాల ప్రకారమే రాజమండ్రి నగరంలోని మొత్తం కాలుష్యంలో సగం ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే వస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరం మొత్తం మీద రోజుకు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అయితే, ఒక్క ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వెలువడుతున్నాయని వివరించారు. ఈ వ్యర్థ జలాల్లో ప్రమాదకర రసాయనాలు నిర్దేశిత పరిమితికి మించి ఉన్నాయని పరీక్షల్లో తేలిందన్నారు. లాగూన్ల వద్ద సేకరించిన నీటి నమూనాల్లో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) లీటరుకు 36 మిల్లీగ్రాములుగా ఉందని, ఇది ప్రమాణాల కన్నా 20 శాతం అధికమని తెలిపారు. అదేవిధంగా ఫాస్ఫేట్ 6 శాతం, సల్ఫైడ్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాల కన్నా ఏకంగా 70 శాతం అధికంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

**పర్యావరణం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం** పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల గోదావరి నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి జలచరాల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని, నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన, నీటి నాణ్యత క్షీణతతో ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. గతంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించినా, యాజమాన్యం పట్టించుకోలేదని గుర్తుచేశారు.

**ఇక ఉపేక్షించేది లేదు..** నిబంధనలు ఉల్లంఘిస్తున్నందున పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం, జరిమానాలు విధించడం, కంపెనీని సీజ్ చేయడం, లైసెన్సును రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అయితే, పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే సంకీర్ణ ప్రభుత్వం ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చిందని తెలిపారు. గత మూడు నెలలుగా పీసీబీ అధికారులు సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చించినా స్పందన కరువైందని అన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే సమన్లు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేలా చూడాలని అడ్వకేట్ జనరల్, అదనపు ఏజీ, ఇతర ప్రభుత్వ న్యాయవాదులకు సూచించారు. 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' నినాదంతో గోదావరి పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పర్యావరణవేత్తలు, పౌర సమాజం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

## కేబినెట్‌లోకి రాములమ్మ..!?

పాలకుర్తి ఎమ్మెల్యే మమిడాల యశస్వినీ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. తెలంగాణ రాజకీయాల్లో ఫైర్‌బ్రాండ్ నేతగా విజయశాంతి గుర్తింపు పొందారు. గతంలో బీఆర్‌ఎస్‌లో ఎంపీగా పనిచేసిన ఆమెకు ఆ పార్టీ రాజకీయాలు, నేతల వ్యవహారశైలిపై మంచి అవగాహన ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీఆర్‌ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొనే విషయంలో విజయశాంతి వంటి బలమైన వాయిస్ కేబినెట్‌లో ఉంటే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వగల నేతగా ఆమెను పరిగణిస్తున్నట్లు సమాచారం. మంత్రి పదవిపై చర్చల నేపథ్యంలో విజయశాంతి ఢిల్లీకి వెళ్లనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. హైకమాండ్ పెద్దలను కలిసి తన రాజకీయ భవిష్యత్తు, మంత్రి పదవిపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. పార్టీపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయకుండా.. అప్పుడప్పుడు రాజకీయ అంశాలపై తనదైన శైలిలో స్పందిస్తూ వస్తున్నారు. దీంతో ఆమెకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే పార్టీకి మరింత బలమైన స్వరం లభిస్తుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అన్నింటికంటే ఆసక్తికరంగా.. విజయశాంతి కేబినెట్‌లో చేరితే హోంశాఖ కావాలని కోరుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మరోవైపు కేబినెట్‌లోకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను తీసుకునే అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కేబినెట్‌లో రెండు ఖాళీలు ఉండగా.. తాజాగా కొండా సురేఖ బర్తరఫ్‌తో మొత్తం ఇద్దరు లేదా ముగ్గురు కొత్త ముఖాలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు సీనియర్ మంత్రుల శాఖలను మార్చే అవకాశాలపై కూడా కాంగ్రెస్ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే విజయశాంతికి నిజంగానే మంత్రి పదవి దక్కుతుందా.. దక్కితే ఆమె కోరుకుంటున్న హోంశాఖనే కేటాయిస్తారా.. అనే అంశాలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## కొండా సురేఖను తొలగించారు.. పొంగులేటి సంగతి ఏమిటి?:

రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బంధీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితాలోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమస్యలపై ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవమానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

## ఆ పోస్టులతో మాకు సంబంధం లేదు: కొండా సురేఖ స్పష్టీకరణ

తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు. మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు.

# మోదీ సంక్షేమ పథకాలే బీజేపీకి శ్రీరామరక్ష





### మండల ఉపాధ్యక్షులు నాగేంద్రుడు

### ప్రజాక్షేత్రంలోకి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలి

### కల్లూరు అర్బన్1 మండల సంస్థాగత సమావేశం విజయవంతం

### స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా శ్రేణులకు బీజేపీ జిల్లా నాయకత్వం దిశానిర్దేశం

**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే పార్టీకి అసలైన శ్రీరామరక్ష అని, వాటిని ప్రతి గడపకూ బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని బీజేపీ కల్లూరు అర్బన్1 మండల ఉపాధ్యక్షులు నాగేంద్రుడు పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్1 మండల సంస్థాగత సమీక్షా సమావేశం నాగేంద్రుడు అధ్యక్షతన, మండల ఇన్‌ఛార్జ్ మరియు జిల్లా కార్యదర్శి త్రివిక్రమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మండల ఉపాధ్యక్షులు నాగేంద్రుడు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలు, ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల, కిసాన్ సమ్మాన్ నిధి వంటి విప్లవాత్మక కార్యక్రమాలు అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని కొనియాడారు. దేశ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని మోదీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసి, మండలంలో పార్టీని అజేయ శక్తిగా నిలబెట్టేందుకు కార్యకర్తలు సైనికుల్లా కదలాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. మండల స్థాయి కార్యవర్గం మరింత సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు (దీూా2) క్షేత్రస్థాయిలో మూలస్తంభాలని, పార్టీ సంస్థాగత పటిష్టతకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని మార్గదర్శనం చేశారు. బీజేపీ జిల్లా ఇన్‌ఛార్జ్, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మండల పరిధిలో పార్టీ నిర్మాణం పకడ్బందీగా ఉండాలని, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్పష్టం చేశారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, మోదీ పాలన విశిష్టతను ఓటర్లకు వివరిస్తూ ఎన్నికల్లో సత్తా చాటాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్. గీతా మాధురి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు జి.ఎస్. నాగరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, మాలతి, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, అశోక్ శాస్త్రి, నాగభూషణం, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పాల్గొన్నారు. అలాగే బీజేపీ సీనియర్ నాయకులు ఎం. శ్రీనివాసులు, తారకేశ్వర రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, నటేష్, ఎన్. భాస్కర్, మీసాల గంగాధర్, బుసన్న యాదవ్, సోమప్ప యాదవ్, సోమయ్య చారి తదితర నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## కృష్ణాష్టమి వేడుకల్లో ఏం చేస్తున్నారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి...



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 4 కడప జిల్లా.** కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కృతిని కడప నగరంలోని పలు ప్రాంతంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ద్వారకా నగర్ లోని కృష్ణుని ఆలయాన్ని సందర్శించిన శ్రీనివాస్ రెడ్డి స్వామివారికి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం నగరంలోని వై జంక్షన్ వద్ద గల అష్టలక్ష్మి కళ్యాణ మండపంలో కృష్ణాష్టమి సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ శ్రీకృష్ణుని దివ్య ఆశీస్సులతో కడప ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు మరియు సిరిసంపదలో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు అర్చకులు స్థానిక భక్తులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఊరు మెచ్చిన ఉపాధ్యాయుడు ఖాసీం వల్లి



**కాశినాయన సెప్టెంబర్ 4 (నంది పత్రిక ):** ఉపాధ్యాయుడు అంటే కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదుడ విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి. పుస్తకాల్లోని అక్షరాలకు జీవం పోసి, పిల్లలలోని ప్రతిభను గుర్తించి, వారి భవిష్యత్తుకు బాటలు వేసే నిజమైన గురువు సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాడు. అలాంటి ఉపాధ్యాయుల్లో ఒకరుగా నిలుస్తున్నారు ఎస్. ఖాసీం వల్లి.వై. ఎస్సార్ కడప జిల్లా,కాశినాయన మండలం,మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, బాలాయ పల్లె పాఠశాలలో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ, విద్యార్థుల అభ్యున్నతిని తన బాధ్యతగా భావించి నిరంతరం కృషి చేస్తున్నారు. బోధన అంటే కేవలం పాఠ్యాంశాలను పూర్తి చేయడం మాత్రమే కాదని, ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రత్యేక ప్రతిభను వెలికితీసి వారికి ఆత్మవిశ్వాసాన్ని అందించడమే నిజమైన విద్య అని ఆయన నమ్మకం.విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారికి అర్థమయ్యే రీతిలో బోధించడం ద్వారా విద్యపై ఆసక్తిని పెంపొందించేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం. పాఠశాల గోడలకే విద్యను పరిమితం చేయకుండా, విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు. సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పడంలో, పిల్లల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంలో,పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడంలో ఆయన చేస్తున్న గ్రంథాలయ సేవలు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. అందుకే ఆయనను ప్రేమగా, గౌరవంగా పలువురు "ఊరు మెచ్చిన ఉపాధ్యాయుడు" అని అభివర్ణిస్తున్నారు.తన సేవలకు గుర్తింపుగా 2023 లో జిల్లా గ్రంథాలయ సంస్థచే బెస్ట్ టీచర్ అవార్డు, 2024 సంవత్సరానికి గాను డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం,2025 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఆయన విద్యారంగ పట్ల చూపుతున్న అంకితభావానికి నిదర్శనం. అయితే అవార్డులు, సన్మానాల కంటే విద్యార్థుల విజయం మరియు వారి జీవితాల్లో వచ్చే సానుకూల మార్పే నిజమైన పురస్కారమని ఆయన నమ్మకం.ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎస్.ఖాసీం వల్లి వంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులను స్మరించుకోవడం, వారి సేవలను



అభినందించడం సమాజం బాధ్యత."అక్షరాలను ప్రేమించుడ పేదరికాన్ని ఓడించుడ నీ లక్ష్యాన్ని సాధించు."అనే మోటో తో ముందుకు వెళుతున్న ఖాసీం వల్లి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండలం లోని పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అక్షర యజ్ఞం చేస్తున్న ఆదర్శ ఉపాధ్యాయుడు ఖాసీం వల్లి అని పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు కొనియాడుతున్నారు. ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు సెప్టెంబర్ 5, 2026

# జర్నలిస్టులకు వెల్ఫేర్ ఫండ్ రూ 50 కోట్లు కేటాయించాలి.

## నంద్యాలలో ఈ నెల 20న జరిగే జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి.



### ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్.

**బేతంచెర్ల సెప్టెంబర్ 4 ( నందిపత్రిక ).** జర్నలిస్టులకు రూ 50 కోట్ల వెల్ఫేర్ ఫండ్ ను కేటాయించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బేతంచర్ల పట్టణం లోని ఆ సంఘం కార్యాలయంలో ఏపీ.డబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20 వ తేదీన నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని, వివేకానంద ఆడిటోరియంలో జరిగే నంద్యాల జిల్లా ప్రథమ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ,వివిధ పార్టీల జిల్లా అధ్యక్షులు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాయలసీమ ఇన్చార్జి జయరాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు అందరూ హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ,సంక్షేమం,వృత్తి భద్రత కోసం ఫెడరేషన్ నిరంతరం అండగా ఉంటుందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకుని సంఘ కార్య కలాపాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు, చిన్న పత్రికల జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం ,రైల్వే పాసుల పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా ఈ వెంకటేశ్వర గౌడ్ ఎపి డబ్ల్యూ జెఎఫ్ మండల అధ్యక్షులుగా వై. నాగ మధు,ఉపాధ్యక్షులుగా పి. నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా జి వేణుగోపాల్,సహాయ కార్యదర్శిగా కత్తి సుబ్బ రాయుడు, ట్రెజరర్ గా పి.మదన భూపాల్ నాయుడు లతోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు వి. సుబ్బ రాయుడు, దస్తగిరి, రామమో హన్,ఆలకుంట్ల మధు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# కడప కార్పొరేషన్‌లో 66 డివిజన్లకు కాంగ్రెస్ సిద్ధం - ఇక సమరమే!

### 7వ డివిజన్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం

### డివిజన్ నాయకులు ఎన్నికలకు సిద్ధం కావాలి: బండి జకరయ్య



**కడప, సెప్టెంబర్ 4, 2026:** కడప నగరపాలక సంస్థ పరిధిలో ఎన్నికల సందడి ప్రారంభమైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ఎన్నికలకు సిద్ధమవుతోందని కడప అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బండి జకరయ్య తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలోనూ కాంగ్రెస్ పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని, ఇక ప్రజా సమస్యలపై పోరాటంతో పాటు ఎన్నికల సమరానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి గారి ఆదేశాల మేరకు శుక్రవారం కడప నగరంలోని 7వ డివిజన్ పరిధిలోని ఆరోగ్య ఆహార కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి జకరయ్య ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బండి జకరయ్య మాట్లాడుతూ, కడప నగరపాలక సంస్థ డీలిమిటేషన్ ప్రక్రియపై చాలాకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడిందన్నారు. వార్డుల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించిందని తెలిపారు. న్యాయపరమైన అంశాలపై స్పష్టత రావడంతో కడప నగరపాలక సంస్థ పరిధిలో 66 డివిజన్ల ప్రాతిపదికన ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగే అవకాశం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "కడప నగర ప్రజల సమస్యలను నిరంతరం ప్రజల ముందుకు తీసుకెళ్లేది కాంగ్రెస్ పార్టీ. ప్రజా సమస్యలపై పోరాటంతో పాటు రాబోయే ఎన్నికలకు కూడా ప్రతి డివిజన్‌లో పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి. 66 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది నిర్మించాలి. ఇక సమరమే!" అని బండి జకరయ్య అన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన నాయకులకు సూచించారు. డివిజన్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే విస్తృత కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సత్తార్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమాల్ బాషా, కేకేసీ జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, డీసీసీ కోశాధికారి పాలెం హరిప్రసాద్, డీసీసీ కార్యదర్శి సమీవుల్లా ఖాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ రౌఫ్, డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, జహూర్ అహ్మద్, శీలం గంగయ్య, కేకేసీ నగర చైర్మన్ షామీర్ హుస్సేన్, షబానా, పాన్‌వాలా అక్రమ్, కిషోర్, సంతోషమ్మ, రఫీఖ్ ఖాన్, శ్యామలమ్మ, మహమ్మద్ హుస్సేన్, జాబిర్ అలీ, జిలాన్, దినకర్, రాయుడు, ఖాజాపీర్, వెంకటేష్, రెడ్డి బాబు, రవి, ఆసిఫ్ అలీ ఖాన్, దివాకర్ బాబు, నాగరత్నగౌడ్, మహబూబ్ బాషా, సిరాజ్, షేక్ కలిముద్దీన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు బండి ఆత్మకూరుకు ఎమ్మెల్యే బుడ్డా

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 4 :** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం బండి ఆత్మకూరు గ్రామంలో పర్యటించనున్నారు. స్థానిక కస్తూరిబా జూనియర్ కళాశాలలో 1.63 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఐదు కళాశాల భవనాలను ప్రారంభించనున్నట్లు టిడిపి యూనిట్ జాకీర్ ఖాన్, బూత్ కన్వీనర్ అంజాత్ ఖాన్, మహమ్మద్ లు తెలిపారు. కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాలలో నూతన భవనాల ఏర్పాటు వల్ల విద్యార్థినులకు ఎంతో వసతి సౌకర్యం ఏర్పడుతుందని వారు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్యకర్తలందరూ పాల్గొనాలని టిడిపి నాయకులు విజ్ఞప్తి చేశారు.



# ప్రజాస్వామ్య హక్కులు కాపాడుకోవాలి...



## జన్ జీ తో మోడీ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుంది.
## సర్ పేరుతో 5 కోట్ల ఓట్లు తొలగింపు..
## మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ్ రావు..

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక )** :కేంద్రంలో బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను, భావా ప్రకటన స్వేచ్ఛను హరించి వేస్తుందని, ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే వారిని ఉపా చట్టం కింద అరెస్టులు చేసి జైళ్లలో ఉంచుతుందని మాజీ ఎమ్మెల్సీ కే. లక్ష్మణ్ రావు ఆరోపించారు.దేశంలో అత్యున్నతమైనది రాజ్యాంగమని,భారతీయుల పవిత్ర గ్రంధం రాజ్యాంగమని జన్ జీ ఉద్యమ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య హక్కుల రక్షణకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి రెండవ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం నంద్యాల పట్టణం లోని రామకృష్ణ డిగ్రీ కాలేజీ లోని వివేకానంద ఆడిటో రియంలోసిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో "ప్రమాదంలో ప్రజాస్వామ్యం" అనే అంశం పై సదస్సు పట్టణ కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సు కు ముఖ్యతిధిగా హాజరైన కె. ఎస్.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు భావ ప్రకటన స్వేచ్ఛ, అసమ్మతి, నిరసన హక్కులకు భంగం వాటిల్లే విదంగా మోడీ ప్రభుత్వం ఉపా చట్టం తెచ్చి వేలాది మందిని విచారణ లేకుండా జైళ్లలో పెట్టిందన్నారు.జె ఎన్ యూ విద్యార్థి ఉమర్ ఖలీద్ 6 ఏళ్లుగా బెయిల్ లేకుండా జైల్ లో ఉన్నాడని, కుర్చీకే పరిమితమైన ప్రముఖ రచయి తల సంఘం నాయకుడు సాయిబాబాను ఉపా చట్టం కింద అరెస్టు చేసి అతను చనిపోయో వరకు జైల్లో ఉంచార న్నారు.అలాగే ప్రముఖ పాత్రికేయుడు ప్రభీర్ పురకాయిస్తా ను అక్రమంగా అరెస్టు చేసి ఏడాది పాటు జైల్ లో ఉంచారన్నారు. ఢిల్లీ హైకోర్టు ప్రభీర్ పురకాయిస్తా పైన ఉన్న కేసులనన్నిటిని కొట్టి వేసిందని గుర్తు చేశారు.సర్ ప్రక్రియ ద్వారా దేశంలో కొట్లాది మంది ఓట్లను తొలగించే ప్రక్రియ రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమైందన్నారు. దేశంలో ఇప్పటికే 5 కోట్ల ఓట్లను తొలగించరని లక్ష్మణ్ రావు ఆరోపించారు. కర్ణాటకలో కోటి ఓట్లను తొలగిస్తే సినీ నటుడు ప్రకాష్ రాజ్ ఆధ్వర్యంలో చలో ఎలక్షన్ కమీషన్ ఉద్యమాన్ని చేపట్టారన్నారు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో దక్షిణాది రాష్టాలకు బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు., 2023 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పటికి మోడీ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. మళ్లీ మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో మహిళా ఓటు బ్యాంకు కోసం ప్రయత్నిస్తుందని వాఖ్యనించారు. తన మాట వినని భిన్నమైన రాజకీయ పార్టీలను సిబిఐ, ఈడీ, ఇన్ కం టాక్స్ వంటి విభాగాలతో ఒత్తిడి తెస్తూ లొంగదిసుకునే ప్రయత్నం చేస్తుందని, తన దారిలోకి రాకుంటే పార్టీల నాయకులను చీల్చి వేస్తూందన్నారు.శివ సేన, తృణముల్ కాంగ్రెస్,అమ్ ఆద్మీ పార్టీ మొదలైన పార్టీల నుండి ప్రజా ప్రతినిధులను చీల్చివేశారన్నారు. ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జనరేషన్ జీ ఉద్యమం ప్రశ్నించే ధైర్యాన్ని యువతలో కలుగ జేసిందన్నారు.ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడానికి ఈ ఉద్యమం కీలక పాత్ర పోషించిందన్నారు. ఎస్ఎఫ్ఐ వంటి విద్యార్థి సంఘాలు ఉద్యమానికి అండగా నిలబడ్డాయని, దేశంలో నెలకొన్న నిరుద్యోగము యువజనులలో అసంతృప్తిని ఈ ఉద్యమం ప్రతిబిం బింపచేసిందన్నారు. సీతారాం ఏచూరి జీవిత కాలమంతా పాలక పార్టీలను ప్రశ్నిచడం, ప్రజాసమస్యలపై నిక్కచ్చిగా పోరాడటం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన, మతోన్మాదానికి వ్యతిరేకంగా సెక్యులర్ భావాల కలిగిన పార్టీలను ఐక్యం చేయడంలో ఏచూరి క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. రాజ్యాంగ హక్కులను విలువలను ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలని అప్పుడే సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లిన వారమవుతామన్నారు.కేంద్రంలోని ప్రధాని మోడీ నాయకత్వంలోని బిజెపి మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే మోడీ విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు పిలుపునిచ్చారు.జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల మధ్యన చిచ్చు పెట్టడం, హిందూ ముస్లిం పేరుతో ప్రజలు ఐక్యంగా లేకుండా రెండు వర్గాలుగా చీలుస్తుంద"న్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. జన్ జీ ఉద్యమాన్ని చూసైనా మోడీ ప్రభుత్వం కళ్లు తెరవాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, వి ఏసురత్నం, టి రామ చంద్రుడు, నరసింహ నాయక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, డి మౌలాలి లతోపాటు సీనియర్ నాయకులు తోటమద్దులు,ఏ రాజశేఖర్,ఎల్లయ్య,పార్టీ జిల్లా నాయకులు రత్నమయ్య,బాలవెంకట్, ఎమ్మార్. నాయక్,షేభారాణి ,నాగమణి,పట్టణంలోని ముస్లిం జేఏసీ గౌరవ అధ్యక్షులు అబ్దుల్ సమద్, అబులైజ్ ,ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావు,జైలాన్, వెంకట్రావు, రానా, నరసింహ,రామ్ నాయక్, శివరాం,గోపాల కృష్ణ,నాగేశ్వరరావు శివ, దుర్గ,రమణ కుమారి, సునీత,శివమ్మ,శివలింగం, మారెన్న, అంజనేయులు, బుజ్జి, వీరితో పాటు 500మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: ఏపీఎన్జీవోస్



**బద్వేల్, సెప్టెంబర్ 4 (నంది పత్రిక):**ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీఎన్జీవోస్ బద్వేల్ తాలూకా అధ్యక్షుడు టి. నరసింహారెడ్డి కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఆలపాటి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రమణ, కడప జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ బలపనూరు శ్రీనివాసులు, కార్యదర్శి నిత్యపూజయ్య ఆదేశాల మేరకు బద్వేల్ తాలూకా అధ్యక్షుడు టి. నరసింహారెడ్డి, కార్యదర్శి వి. శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ఈసీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీని వెంటనే నియమించి, 30 శాతం ఐఆర్ విడుదల చేయాలని కోరారు. గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వం మిగిల్చిన బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు అదనంగా ఐదు రోజుల క్యాజువల్ లీవ్, వయోపరిమితితో సంబంధం లేకుండా చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు కార్పొరేట్, ఎయిడెడ్ కాలేజీల సిబ్బంది పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం, కొంత మేర పాత బకాయిలను విడుదల చేయడం వంటి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ, మిగిలిన సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ బి. యంగయ్య, పి. మధుసూదన్‌రెడ్డి, టి.ఎన్.వి. కృష్ణప్రసాద్, కె. వెంకటమ్మ, వి. జనార్దన్, వి. సుబ్బారెడ్డి, బి.వి. రమణ, కె. వెంకటసుబ్బయ్య, లక్ష్మీ నరసమ్మ, నాగమ్మ, ఎస్.కె. ఖరీమున్, ఉమాదేవి తదితరులతో పాటు బద్వేల్ తాలూకాలోని వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# పేదరికాన్ని జయించిన పట్టుదల.. డాక్టర్ కావాలన్న కల సాకారం

## తిరుపతి శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన వెలుగోడు విద్యార్థిని మిద్దె భారతి



**వెలుగోడు, సెప్టెంబర్ 4 (నంది పత్రిక):** కష్టాలు ఎన్ని ఎదురైనా లక్ష్యాన్ని వదలకుండా పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సొంతమవుతుందని వెలుగోడు పట్టణానికి చెందిన విద్యార్థిని మిద్దె భారతి నిరూపించింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, తండ్రి కష్టాన్ని తన విజయానికి స్ఫూర్తిగా మలుచుకుని తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.తండ్రి కష్టమే స్ఫూర్తిగా..వెలుగోడు పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన మిద్దె రాజేష్ స్థానిక ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్‌గా పనిచేస్తూ, మరోవైపు ఎంపీటీసీ సభ్యుడిగా ప్రజాసేవలో కొనసాగుతున్నారు. పరిమిత ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తూనే తన కుమార్తెను ఉన్నత చదువులు చదివించాలనే లక్ష్యంతో ఎన్నో ఇబ్బం దులను ఎదుర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో అప్పులు చేసి మరీ భారతికి చదువులో ఎలాంటి లోటు రాకుండా ప్రోత్సహించారు.తండ్రి పడుతున్న కష్టాలను అర్థం చేసుకున్న భారతి.. చిన్ననాటి నుంచే డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని పెట్టుకుని చదువుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ పట్టుదలతో చదువుకుని వైద్య విద్యలో అడుగుపెట్టింది.

**విద్యాభ్యాసం.. నీట్‌లో ప్రతిభ** భారతి తన పదో తరగతి విద్యను వెలుగోడులోని డిపాల్ పాఠశాలలో, ఇంటర్మీడియట్‌ను కర్నూలులోని శ్రీకృష్ణ జూనియర్ కాలేజీలో పూర్తి చేసింది. అనంతరం కర్నూలులోని నారాయణ కోచింగ్ సెంటర్‌లో నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుంది. నీట్2025లో 462 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంక్ 1,46,461, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ర్యాంక్ 4,926 సాధించింది. ఈ ర్యాంకు ఆధారంగా తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.

**వెలుగోడులో అభినందనల వెల్లువ**డ్రైవర్ కుమార్తెగా సాధారణ కుటుంబం నుంచి వచ్చిన భారతి వైద్య విద్యలో సీటు సాధించడంతో వెలుగోడులో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ఆమెను, ఆమె తండ్రి రాజేష్‌ను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, బంధుమిత్రులు అభినందిస్తూ సత్కరిస్తున్నారు.పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని, పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మిద్దె భారతి విజయం చాటిచెబుతోందని పలువురు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు భారతి సాధించిన విజయం ఎంతో స్ఫూర్తిదాయకమని అభినందించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 4 (నంది పత్రిక):** మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలో వెలసిన అహోబిలం ఇస్కాన్ టెంపుల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేడుకలు ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్ట్ ఇంచార్జ్ చంద్ర కేశవ దాస్ ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయం మంగళహారతి, తొలి దర్శనం మరియు ప్రత్యేక భజనలు, ఉట్ల ఉత్సవం, అన్న ప్రసాద వితరణ, డప్పుల భజన, శ్రీ రాధా గోవిందులకు మహా శంఖాభిషేకం మహా హారతి 108 రకాల మహా నివేదన జన్మాష్టమి మహా ప్రసాద వితరణ, అనేక భక్తి సంకీర్తనలు వైష్ణవ భజన కీర్తనలు, శ్రీ ప్రభుపాద అభిషేకము, వ్యాస పూజ, ప్రవచనము, మధ్యాహ్నం హారతి, 56 రకాల వంటకాల నివేదన, నందనోత్సవ విందు భోజన వసతులు కల్పించారు. సాయంత్రం అనేక గ్రామాల నుంచి వచ్చిన యువకులకు ఉట్టికొట్టే పోటీని నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన యువకులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా నిర్వహించిన పలు సంస్కృతి కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ ఉత్సవాలకు అనేక గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు.



## పోతురాజు సహిత గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠలో మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 4 (నంది పత్రిక ):** బద్వేల్ నియోజకవర్గం, అక్కలరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ పోతురాజు సహిత శ్రీ గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, పురోహితులు స్వాగతం పలికి, పూలమాలలు వేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం కరువు పీడిత ప్రాంతం కావడంతోనే గ్రామస్తులంతా కలిసి ఇక్కడ గంగమ్మ దేవత ఆలయాన్ని నిర్మించుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురిసి, భూగర్భ జలాలు పెరగాలని గంగమ్మ తల్లిని ప్రార్థించినట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు తెలిపారు. అనంతరం ఈ ప్రాంత నీటి సమస్యలపై నాగార్జున రెడ్డి స్పందిస్తూ... వెలుగొండ ప్రాజెక్టు ద్వారా బద్వేల్ నియోజకవర్గానికి దాదాపు 40 వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటివరకు దానికి సంబంధించిన భూసేకరణగానీ, కాలువల పనులుగానీ ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. ఈ ప్రాంతం భౌగోళికంగా ఎగువన ఉండటం వల్ల తెలుగుగంగ నీరు ఇక్కడికి చేరుకోలేకపోయిందని విశ్లేషించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయి నీరు వస్తేనే ఈ ప్రాంత తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆకాంక్షించారు.ఈ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా గత మూడు రోజులుగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వందలాది మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వెలుగోడులో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
### భక్తిశ్రద్ధలతో పూజలు.. వైభవంగా శ్రీకృష్ణుడి శోభాయాత్ర.. ఆకట్టుకున్న ఉట్టి కొట్టే కార్యక్రమం



**వెలుగోడు, సెప్టెంబర్ 4 (నంది పత్రిక):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వెలుగోడు పట్టణంలో శుక్రవారం ఆధ్యాత్మిక సందడి. త్రైత సిద్ధాంత బృందం, యాదవ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అన్నదానం, శ్రీకృష్ణుడి శోభాయాత్ర, కోలాట ప్రదర్శనలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలతో పట్టణంలో పండుగ వాతావరణం.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలుస్థానిక వాసవి కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి వేద మంత్రోచ్ఛరణల నడుమ విశేష పూజలు నిర్వహించి. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు. అనంతరం భక్తుల కోసం నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారిశాల వద్ద ప్రారంభమైన ఊరేగింపు గ్రామపంచాయతీ కార్యాలయం, పెద్ద దేవాలయ ప్రాంగణం, తెలుగుపేట, చాకలిపేట మీదుగా సాగి తిరిగి అమ్మవారిశాలకు చేరుకుంది. శోభాయాత్రలో చిన్నారులు, బాలికలు ప్రదర్శించిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీధుల వెంట భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి మంగళహారతులు సమర్పించారు. మహిళలు ఇళ్ల ముందు స్వామివారికి నైవేద్యాలు సమర్పించి భక్తిని చాటుకున్నారు. శోభాయాత్ర అనంతరం స్థానిక సంజీవరాయ దేవాలయం వద్ద ఉట్టి కొట్టే సమయంలో ఉత్సాహభరితంగా జరిగింది. యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీపడగా, వీక్షించడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. దీనితో ఆలయాలు కృష్ణనామస్మరణతో మార్మోగాయి.కార్యక్రమంలో త్రైత సిద్ధాంత సభ్యులు వెంకటేశ్వర్లు, జనార్ధన్ , యాదవ సంఘం నాయకులు రఘురాముడు, నాగేశ్వరరావు, వెంకటయ్య, సూర్యనారాయణ, విజయ్, రాఘవేంద్ర, సుమన్ ఇతరులతో పాటు భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎల్లావత్తుల సోషల్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 4 (నంది పత్రిక):** మండలంలోని ఎల్లావత్తుల జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన ఈయనకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉన్నత అధికారులు పురస్కారము అందజేయనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైనందుకు పలువురు తోటి ఉపాధ్యాయులు ఎస్టియు ఉపాధ్యాయ సంఘం గ్రామ పెద్దలు స్నేహితులు ఉత్తమ ఉపాధ్యాయు డుచంద్రశేఖర్ ను శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

# కృష్ణుడు పుట్టినరోజే కృష్ణాష్టమి

## కల్వల గ్రామంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుడు పుట్టినరోజు కృష్ణాష్టమి పండుగను జరుపుకుంటారు. భాద్రపద మాసం అష్టమి తిథి రోహిణి నక్షత్రం రోజున అర్ధరాత్రి శ్రీకృష్ణుడు జన్మించాడు. 5000 సంవత్సరాల క్రితం మధురై చెరసాలలో శ్రీకృష్ణుడు జన్మించాడు. కంసుడు అనే రాక్షసి రాజు తన చెల్లెలు దేవకీకి పుట్టబోయే సంతానం వల్ల తనకు చావు ఉందని గ్రహించి, దేవకీ, వసుదేవులను చెరసాలలో బంధించాడు. పుట్టిన ఏడు బిడ్డలను కంసుడు హతమారుస్తూ వచ్చాడు. వారికి పుట్టిన ఎనిమిదో బిడ్డను వసుదేవుడు రహస్యంగా గోకులానికి తీసుకువెళ్లి యశోద దగ్గర పెంచాడు. అందుకే శ్రీకృష్ణుడు గోకులంలో పెరిగాడు. విశ్వాసం సందర్భంగా ఇల్లంతా పూలతో అలంకరించి కృష్ణుడి బొమ్మను ఉయ్యాలలో పెట్టి ఊపుతారు. వెన్న అటుకులు పాయసం నైవేద్యం పెడతారు. పిల్లలను కృష్ణుడిలా రాధలా అలంకరిస్తారు. కృష్ణాష్టమి రోజున చిన్న పిల్లలను కృష్ణుడిలా అలంకరించి మురిసిపోవడం మన తెలుగు ఇళ్లలో ఉన్న పెద్ద సాంప్రదాయం. చెడు మీద గెలిచిన రోజు కాబట్టి అన్యాయం అహంకారం పోవాలని న్యాయం గెలవాలని గుర్తు చేసుకోవడానికి ఈ పండగ చేస్తారు. మనిషి బాధలో ఉన్నప్పుడు ఎలా బతకాలో 700 శ్లోకాలతో భగవద్గీతను కృష్ణుడు ఇచ్చాడని పురాణాలు చెపుతాయి. భగవద్గీత ఒక మత గ్రంథం కాదు జీవితంలో ఎలా బతకాలో చెప్పే మ్యాన్యువల్ వంటివి. కృష్ణాష్టమి సందర్భంగా పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుట్టయ్య, నర్సయ్య, శ్రీను, రవి,రాములు,యాదయ్య, మల్లయ్య, నాగేందర్, యాకాంతం, శ్రీనివాస్,గుట్టయ్య, యాకన్న వెంకటయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయినిల అవార్డు కు ఎంపిక





**బనగానపల్లె సెప్టెంబర్ 4నందిపత్రిక** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బనగానపల్లె బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయినిలు ఉత్తమ ఉపాధ్యాయినిల అవార్డు కు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ తెలిపింది. జి రమాదేవి స్కూల్ అసిస్టెంట్ తెలుగు మరియు ఎన్ . జైబున్నిస హిందీ స్కూల్ అసిస్టెంట్ లు నంద్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ లకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయినీ, ఉపాద్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ వారికీ అభినందనలు తెలిపారు.రమాదేవి,జైబున్నిసా ఉపాధ్యాయినిలు క్రమశిక్షణ కు మారుపేరు అని వారు ఎంతో నిబద్ధత తో పిల్లల చదువు కోసం వారి సబ్జెక్ట్స్ లో విశేషణ మైన కృషి చేశారని ,10 వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఫలితాలు మరియు అత్యుత్తమ మార్కులు సాధించారు అని వారికి ఈ అవార్డ్ రావడం పాఠశాల కు ఎంతో గర్వకారణం అని వారు ఈ అవార్డ్ కు సంపూర్తి గా అర్హులు అని ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు

## ఉత్తమఉపాధ్యాయుడిగా(స్కాట్ మాస్టర్) పి.డి. పేరూరు శ్రీనివాసులు ఎంపిక



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 4 (నంది పత్రిక):** ఆదర్శ పాఠశాల మరియు కళాశాల, రుద్రవరం ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.డి. పేరూరు శ్రీనివాసులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా(స్కాట్ మాస్టర్)ఎంపికయ్యారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తూ, వారిని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దడంలో శ్రీనివాసులు విశేష కృషి చేస్తున్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు పాఠశాల క్రీడా ప్రతిభను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల చేతుల మీదుగా పి .శ్రీనివాసులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పి.డి. పేరూరు శ్రీనివాసులకు పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఆలమూరు గ్రామ పెద్దలు, స్నేహితులు మరియు విద్యాభిమానులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు పట్టణంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోడుమూరు నియోజకవర్గం కోడుమూరు పట్టణంలోని గొల్ల వీధిలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణాష్టమి మండపాన్ని సందర్శించిన బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరిగెల మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం ప్రతి ఒక్కరికీ ధర్మం, న్యాయం సత్యం వైపు నడిచే మార్గాన్ని చూపిస్తుందని అన్నారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు అందించిన సందేశాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణుడి బోధనలను ఆచరిస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం, శాంతి నెలకొల్పేందుకు కృషి చేయాలని కోరారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, ఐశ్వర్యాలను తీసుకురావాలని శ్రీకృష్ణుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాతో పాటు బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బోయ వీరేంద్ర,మండల ప్రధాన కార్యదర్శి గొల్ల వీరేష్,శ్రీరాములు,సద్దాం,రంగస్వామి,అక్బర్, చాంద్ బాషా,హనుమంతు, మధు, కౌలుట్ల మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పుట్టినరోజు వేడుకలు

**పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున కేక్ కటింగ్, శాలువాలు, పూలమాలలతో సత్కారం**

**అభిమానులు, కార్యకర్తల సమక్షంలో డీజేలతో హోరెత్తిన సంబరాలు**





**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 04 ( నంది పత్రిక )** నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ జన్మదిన వేడుకలు నంద్యాల నియోజకవర్గ పరిధిలో అత్యంత వైభవంగా జరిగాయి. నంద్యాల పట్టణంలోని పలు వార్డులతో పాటు స్థానిక టిడిపి కార్యాలయంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తల కోలాహలం, డీజే పాటల నడుమ పండుగ వాతావరణం నెలకొంది. భారీ సంఖ్యలో తరలివచ్చిన జనసందోహం మధ్య ఎన్ఎండి ఫిరోజ్ భారీ కేక్‌లను కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు ఆయనకు భారీ పూలమాలలు, శాలువాలు కప్పి, బొకేలు అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను ప్రారంభించి రక్తదానం చేసిన అభిమానులకు సర్టిఫికెట్లను ఇచ్చారు. అలాగే నందాల ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాన్ని ప్రారంభించి రోగులకు అన్నదాన కార్యక్రమం చేశారు. నియోజకవర్గంలోని పలు వార్డుల్లో సైతం స్థానిక కార్యకర్తలు కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే పార్టీ కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి ఫిరోజ్ గారు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆశీర్వదించడం మరియు ప్రార్థించడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. తనపై ఎనలేని ప్రేమ, అభిమానాన్ని చూపిస్తూ పుట్టినరోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులకు, స్వయంగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు అభినందనలు



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 4 (నంది పత్రిక)** మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల(మెయిన్), పోరుమామిళ్ల నందు గతంలో 43 మంది విద్యార్థులు ఉండగా ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయ బృందం ప్రత్యేక క్యాంపెన్ ఏర్పాటు చేసి విద్యార్థుల సంఖ్యను 85కు పెంచడం జరిగింది. అంతేకాకుండా తను పనిచేసినటువంటి కలసపాడు మండలం రాజుపాలెం, ఓబులవారిపల్లి మండలం పాపిరెడ్డి పల్లె గ్రామాలలోని పాఠశాలలో అత్యవసరమైనటువంటి మౌలిక వసతులను సొంత నిధులు సుమారు 150000, మరియు 200000 దాతల సహాయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. విద్యార్థులను చక్కగా విద్యలో తీర్చిదిద్దుటలో భాగంగా, పోరుమామిళ్ల మెయిన్ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుడు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి తన సొంత నిధులతో తమ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న 20మంది విద్యార్థిని విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడం కోసం తమ పాఠశాలలోని విద్యార్థులకు నవోదయ పరీక్షలకు శిక్షణ ఇస్తూ ఉచితంగా నవోదయ పరీక్షల మెటీరియల్ ను అందించడం జరిగింది . అంతేకాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. పైన పేర్కొన్న సేవలకు గా ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి ఎన్నిక కావడం జరిగింది. సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మండల ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఆళ్లగడ్డలో ఈనెల 6 ఆదివారం ఉచిత మెగా కంటివైద్య శిబిరం




**ఆళ్లగడ్డ, ప్రతినిధి సెప్టెంబర్ 4, నంది పత్రిక** ఆవోపా సేవాసదన్ ఆధ్వర్యంలో అమరావతి, లక్ష్మి నారాయణ ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ నెల 4 వతేదీ ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరము నిర్వహిస్తున్నామని డాక్టర్ ఎ.వి.రామసుబ్రమణ్యం, అవొపా కన్వీనర్ వెంకట సుబ్బయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ఆవోపా కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణం అమ్మవారిశాల వీధిలో ఆవోపా సేవాసదన్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్యశిబిరం నిర్వహిస్తామన్నారు.కర్నూలు సుశీల నేత్రళయ డాక్టర్ సుధాకర్ రావు సారథ్యంలో వారి వైద్య బృందంతో కంటి పరీక్షలు నిర్వాహించి, అవసరం అయిన వారికి కంటి అద్దాలు, మందులు యిచ్చి వైద్య సెవలు అందిస్తారాన్నారు. ఈ మెగా వైద్య శిభిరానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ముఖ్య అతిధిగా హాజరవుతారన్నారు. కావున ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ పరిసర ప్రాంత ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవొపా ఆళ్లగడ్డ అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి గోవింద రాజులు, ట్రెజరర్ రాజేంద్ర ప్రసాద్, సభ్యులు జనార్ధన్, జగదీష్, సత్యం పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాలలో ఘనంగా "ప్రజా దర్బార్"**

**అర్జీలను స్వయంగా స్వీకరించి, అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఫరూక్**



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 04 ( నంది పత్రిక )** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఫరూక్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి, జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... "ప్రజల చెంతకే పాలనను తీసుకురావాలన్నది మన ప్రభుత్వ సంకల్పం అని. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అర్జీదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడటమే మా ప్రాధాన్యత అన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం మరియు తెలుగుదేశం పార్టీ పక్షాన నిరంతరం అందుబాటులో ఉంటాం" అని హామీ ఇచ్చారు.




## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్ సమీపంలోని శ్రీకృష్ణ దేవాలయంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కృష్ణమ్మ ప్రజలందరి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం స్వామివారిని ప్రార్థించారు.అనంతరం భక్తులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బాల కొండప్ప,బసవరాజు,కృష్ణ, వీరేశ్,బిమ్మిలింగప్పా,టీడీపీ నాయకులు సాదిక్ వలి,మల్లికార్జున,నాగరాజు, భాస్కర్, లక్ష్మీనారాయణ, చంద్ర, భరత్, మునిస్వామి, ఉపేంద్ర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు పిల్లలతో లోయలోకి దూకి జాతీయ మహిళా రెజ్లర్ ఆత్మహత్య

మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లాలో క్రీడా లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసేలా విషాద ఘటన చోటుచేసుకుంది. 'మహారాష్ట్ర టైగ్రెస్'గా పేరొందిన జాతీయ మహిళా రెజ్లర్ అశ్విని మనోహర్ పాల్ తన ముగ్గురు పిల్లలతో కలిసి నల్‌దుర్గ్ కోటపై నుంచి 100 అడుగుల లోతైన లోయలోకి దూకింది. ఈ దారుణ ఘటనలో అశ్విని, ఆమె ఐదేళ్ల కుమారుడు అజింక్యా అక్కడికక్కడే మృతి చెందగా, కవల కుమార్తెలలో క్రాంతి ఆసుపత్రిలో కన్నుమూసింది. మరో చిన్నారి వీరా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడుతోంది. జాతీయ స్థాయిలో 5 స్వర్ణాలు, 6 రజత పతకాలు సాధించిన అశ్విని మృతిపై తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. భర్త, అత్తమామల శారీరక, మానసిక వేధింపుల వల్లే ఈ తీవ్ర నిర్ణయం తీసుకుందని అశ్విని తండ్రి ఫిర్యాదు చేయడంతో నల్‌దుర్గ్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# నంద్యాలలో ఘనంగా ఎన్ఎండీ ఫిరోజ్ జన్మదిన వేడుకలు







**42 వార్డ్ ఇంచార్జి ప్రదీప్ రెడ్డి భారీ ర్యాలీ. టీడీపీ పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా సంబరాలు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 4 ( నంది పత్రిక)** నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ జన్మదిన వేడుకలు నంద్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఫిరోజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 42వ వార్డు టీడీపీ లీడర్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సంబరాలు నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తలతో కలిసి డ్రమ్స్ మోతల మధ్య భారీ రోడ్ షో నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ, ఉత్సాహంగా నినాదాలు చేస్తూ పార్టీ కార్యాలయానికి ప్రదీప్ రెడ్డి కార్యకర్తలు,అభిమానులతో చేరుకున్నారు.ప్రదీప్ రెడ్డి వెంట భారీ సంఖ్యలో అభిమానులు, టీడీపీ కార్యకర్తలు తరలివచ్చారు రోడ్ షోతో పార్టీ కార్యాలయం పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది.భారీ కేక్‌తో పార్టీ కార్యాలయానికి చేరుకున్న ప్రదీప్ రెడ్డి, ఎన్ఎండీ ఫిరోజ్‌తో కలిసి భారీ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఫిరోజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఫిరోజ్ జన్మదిన వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సందడి, అభిమానుల నినాదాలతో పార్టీ కార్యాలయ ప్రాంగణం మార్మోగింది జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బ్లడ్ డొనేషన్ కార్యక్రమం కూడా నిర్వహించారు. రక్తదానం చేసి సామాజిక సేవకు ప్రాధాన్యత ఇచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. ఫిరోజ్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను ప్రోత్సహిస్తూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్న నాయకుడిగా ఫిరోజ్‌ను పలువురు కొనియాడారు 42వ వార్డు టీడీపీ ఇంచార్జ్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూఎన్ఎండీ ఫిరోజ్ జన్మదినం సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఫిరోజ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.టీడీపీ పార్టీ బలోపేతానికి ఫిరోజ్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్న ఫిరోజ్‌కు కార్యకర్తల నుంచి మంచి ఆదరణ ఉందన్నారు.ఫిరోజ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన జీవితాన్ని గడపాలని తెలిపారు.అలాగే జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదానం వంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.పుట్టినరోజు సందర్భంగా అభిమానులు చూపించిన ప్రేమాభిమానాలు మరువలేనివని, కార్యకర్తలే పార్టీకి బలమని ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. ఫిరోజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

# ఫిరోజ్ అంటే ఎంత అభిమానమో.

## పుట్టినరోజుకు బంగారు ఉంగరం బహుకరించిన గోసుల నాగేశ్వర రావు.



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 4 ( నంది పత్రిక )** నంద్యాల తెలుగుదేశం యువనాయకుడు ఎన్.ఏం.డి.ఫిరోజ్ అంటే ఎంత అభిమానమో తెలిసింది.ఫిరోజ్ 46 వ పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి ముందస్తు పుట్టినరోజు సంబరాలు జరిగాయి.15 వార్డ్ ఇంచార్జ్ గోసుల నాగేశ్వర రావు ఫిరోజ్ పై అభిమానంతో ఆయన చేతికి బంగారు ఉంగరం తొడిగి అభిమానాన్ని చాటుకున్నారు.మిత్రబృందంతో కలిసి కేకు కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.రాత్రి 12 తర్వాత పెద్ద సంఖ్యలో వచ్చిన అభిమానుల సమక్షంలో కేకు కట్ చేశారు.ఈ రోజు ఉదయం 10 గంటలనుంచి ఫిరోజ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఆటో నగర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ ,కమిటీ సభ్యులు 46 కేజీల భారీ కేకును 11 గంటలకు కట్ చేయనున్నారు.ఫిరోజ్ అభిమానుల సందడే సందడి.



# తిమ్మాపురంలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ఆకట్టుకున్న చిన్నికృష్ణులు, ఉట్టికొట్టే పోటీలు**

**మహానంది,సెప్టెంబరు 4 (నంది పత్రిక):–** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం, భక్తి సందడి నెలకొంది.పండుగను పురస్కరించుకుని ఆలయ అర్చకులు శ్రీకృష్ణ ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.సాయంత్రం గ్రామంలో నిర్వహించిన ఉట్టికొట్టే పోటీలు గ్రామస్థులను ఎంతగానో అలరించాయి.యువకులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీల్లో పగడాల ప్రసాద్ విజేతగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు.విజేతకు యాదవ సంఘం ప్రతినిధులు నగదు బహుమతిని అందజేశారు.చిన్నికృష్ణులు, గోపికల అలంకరణలు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక, వేషధారణ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.శ్రీకృష్ణుని వేషధారణ పోటీల్లో భీష్మ యాదవ్ ప్రథమ విజేతగా, సందీప్ యాదవ్ ద్వితీయ విజేతగా నిలిచారు. అలాగే గోపిక వేషధారణలో మెరిసిన హన్సికకు కూడా నగదు బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు,మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తిమ్మాపురంతో పాటు మహానంది మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో,ఘనంగా జరిగాయి.





# ఘనంగా శ్రీ కృష్ణష్టామి వేడుక



**బనగానపల్లె సెప్టెంబర్ 4నందిపత్రిక** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల వెంకటాపురంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గెలగాని ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా శ్రీకృష్ణ భగవానుడు,అర్జునుడు, కంస మహారాజు, బకాసురుడు,రాధాదేవి మరియు గోపికలు వేషధారణలో 11 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణార్జునుల మధ్య జరిగిన భగవద్గీత శ్లోకాలు మరియు మహాభారత యుద్ధ సందేహాలు, కంస మహారాజు, శ్రీకృష్ణ భగవానుడిని మధ్య జరిగిన సంభాషణలు నాటక ప్రదర్శన రూపంలో విద్యార్థులుఅద్భుతంగా నిర్వహించారు.బనగానపల్లె మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ ) విద్యార్థుల నాటక ప్రదర్శనను తిలకించారు.అనంతరం ఎంపిడిఓ వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఇంత అద్భుతంగా నాటక ప్రదర్శన మరియు వేషధారణలు నిర్వహించడం పై విద్యార్థులను అభినందించాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి శ్రీలత, శ్రీ ఖాదర్ బాషా మరియు సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు గడ్డం నాగేశ్వర్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి శ్రీకృష్ణుని బోధనలే స్ఫూర్తి.

**నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు**

**సత్యం, ధర్మం, కర్తవ్యనిష్ఠకు కృష్ణావతారం ప్రతీక**

**భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు**

**ఘన స్వాగతం పలికిన పద్మావతినగర్ శ్రీకృష్ణ దేవాలయ కమిటీ సభ్యులు**

**ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 4 ( నంది పత్రిక )**

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో కొలువైన శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత భక్తిప్రపత్తుల నడుమ వైభవంగా జరిగాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా.. ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు గురువారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పండుగ వాతావరణం ఉట్టిపడుతున్న దేవాలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు** అనంతరం అభిరుచి మధు శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ధర్మ పరిరక్షణకే కృష్ణావతారం ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మ పరిరక్షణ, సత్యం, న్యాయం, కర్తవ్యనిష్ఠకు శ్రీకృష్ణుడి అవతారం ప్రతీకగా నిలిచిందన్నారు. సమాజంలో ధర్మాన్ని స్థాపించి, ప్రజలను సన్మార్గంలో నడిపించిన శ్రీకృష్ణుడి బోధనలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ధర్మ సంస్థాపన కోసం అవతరించిన ఆ మహావిష్ణువు భగవద్గీత ద్వారా ప్రపంచానికి అందించిన సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. నేటి యువత శ్రీకృష్ణుని బోధనలను, ధర్మమార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

**ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలి** జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు, , యువత, మహిళలు, పేదలు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో సంతోషం, వెలుగులు నిండాలని ఆ దేవదేవుడిని మనసారా ప్రార్థించినట్లు వెల్లడించారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన దిశగా మరింత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం "గోవిందా నామస్మరణ", "హరే రామ.. హరే కృష్ణ" కీర్తనలతో మార్మోగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్నదానం, ప్రసాద వితరణ తదితర విస్తృత ఏర్పాట్లను అద్భుతంగా నిర్వహించింది.



# పోరుమామిళ్లలో శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థాన ప్రతిష్ఠా మహోత్సవాలు



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 4:(నంది పత్రిక )** కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని మల్లకతవ వద్ద గల ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో నూతన ధ్వజములు, శ్రీ గణపతినాగదేవతల ప్రతిష్ఠతో పాటు శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ఉత్సవమూర్తుల సంప్రోక్షణ కార్యక్రమాలు సెప్టెంబర్ 5 నుంచి 7వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నారు.మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, పారాయణాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 7న ఉదయం యంత్ర, విగ్రహ, ధ్వజ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు, అనంతరం ఉత్సవమూర్తుల కల్యాణం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 3 గంటలకు గ్రామోత్సవం జరగనుంది. ప్రతిష్ఠా మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి పరిపాలన ఆమోదం తెలుపుతూ నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తూ జీ.వో.497 విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నాం

**బి.గిడ్డయ్య...... సిపిఐ జిల్లా కార్యదర్శి**



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లాలో ఆలూరు, ఆదోని పశ్చిమ ప్రాంతానికి 80 వేల ఎకరాలకు సాగునీరు,196 గ్రామాలకు త్రాగునీరు అందించే.పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం జీ.వో. 497 ఇస్తూ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు పరిపాలన ఆమోదం తెలుపుతూ 2028 చివరి నాటికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి తాగునీరు,తాగునీరు అందిస్తామని తెలపడాన్ని సిపిఐ స్వాగతిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తూ, ప్రాజెక్టు నిర్మాణానికి, బాపురము, మొలగవల్లి గ్రామాల దగ్గర నిర్మించే రిజర్వాయర్ల ఏర్పాటు కోసం భూములు ఇస్తున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలని, ఏమాత్రం నీటి వనరులు లేని ఆస్పరి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలోకి చేర్చడంపై జిల్లా కలెక్టర్ , సాగునీటి పారుదల ఉన్నతాధికారులు ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని, సాగునీరు, త్రాగునీరు అందించడంతోపాటు వలసల నివారణకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని వేదవతి ప్రాజెక్టు నిర్మించాలని ఎడారిగా మారకుండా పశ్చిమ ప్రాంతాన్ని కాపాడాలని కోరుతూ సిపిఐ దశలవారీగా అనేక పోరాటాలు నిర్వహించిందని, నెల క్రితం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసి ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించడం జరిగిందని ఆయన తెలియజేస్తూ

,ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే నిర్మాణ ప్రక్రియ ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు లేదు..

కాంగ్రెస్ పార్టీలో ఎక్కడా వర్గపోరు లేదని, నాయకులంతా ఏకతాటిపై నిలిచి పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాదరణ పొందిందని వెల్లడించారు.

# అర్.ఏ.అర్.ఎస్ లో తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించాలి..







### నూనెపల్లె మార్కెట్ యార్డు స్థల కేటాయింపును రద్దు చేయాలి.

### కలెక్టరేట్ తరలింపు, మార్కెట్ యార్డు స్థల కేటాయింపు రద్దుకై ప్రజా ఉద్యమం ఉధృతం

### గిరినాథ్ సెంటర్‌లో రెండో విడత పోస్టుకార్డు ఉద్యమం

### ప్రజా సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమానికి ప్రజల మద్దతు

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 4 ( నంది పత్రిక )** నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో ఏర్పాటు చేసిన తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని తక్షణమే తరలించాలని, నూనెపల్లె మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన రెండు ఎకరాల స్థలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ రెండు ప్రధాన ప్రజా సమస్యలపై ప్రజల మద్దతును కూడగట్టేందుకు అఖిలపక్ష ఐక్యవేదిక సెప్టెంబర్ 2న సాయిబాబా నగర్‌లో పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా శుక్రవారం సెప్టెంబర్ 4న నంద్యాలలోని గిరినాథ్ సెంటర్‌లో రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ప్రజలకు రెండు సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలు స్వయంగా పోస్టుకార్డులపై తమ అభిప్రాయాలను, సమస్యల పరిష్కారం కోసం తమ డిమాండ్లను రాసి, వాటిని ప్రభుత్వానికి చేరేలా పోస్టుబాక్సుల్లో వేశారు. వ్యవసాయ పరిశోధన స్థానం వంటి చారిత్రక వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రాంగణంలో తాత్కాలిక కలెక్టరేట్ ఏర్పాటు చేయడం వల్ల వ్యవసాయ పరిశోధన కార్యకలాపాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వెంటనే కలెక్టరేట్‌ను అక్కడి నుంచి తరలించాలని నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజా అవసరాల కోసం ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీ కార్యాలయం కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించడాన్ని పునఃపరిశీలించి, ఆ కేటాయింపును రద్దు చేయాలని కోరారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు ఏర్వ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కో-కన్వీనర్లు జానయ్య, మహేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ శంకరయ్య, విద్యార్థి నాయకులు రాంబాబు, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, ఏజస్, బొజ్జా దశరథ రామిరెడ్డి, పట్నం రాముడు తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై ప్రజల అభిప్రాయాన్ని నేరుగా ప్రభుత్వానికి తెలియజేయడమే పోస్టుకార్డు ఉద్యమం ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. ప్రజలంతా ఈ ఉద్యమంలో భాగస్వాములై, ప్రభుత్వంపై ప్రజా ఒత్తిడి పెంచి రెండు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా అభిప్రాయాన్ని నేరుగా ప్రభుత్వానికి తెలియజేద్దాం!

ప్రభుత్వంపై ప్రజా ఒత్తిడి పెంచుదాం!

ప్రతి ఒక్కరూ పోస్టుకార్డు ఉద్యమంలో భాగస్వాములు అవుదాం!

# వెంకటేశ్వర్లకి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**నంది పత్రిక ఆత్మ కూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వై వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయ అవార్డు గిరిజన ప్రాంతమైన కొట్టాల చెరువులో డ్రాప్ అవుట్ పిల్లలు లేకుండా చూసుకొని తమ విద్యార్థిని విద్యార్థులకు తన సొంత డబ్బులతో ఐడి కార్డులు తయారు చేయించి ఇవ్వడం కొన్ని విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు ఆటపాటల యందు మరియు చదువుల యందు ప్రైవేట్ స్కూల్స్ కి ధీటుగా తయారు చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు కష్టపడి బాగా చదివితే రాబోయే కాలంలో ఎటువంటి ఉపయోగాలు ఉంటాయో తెలియజేస్తూ వారి భవిష్యత్తుకు మంచి బాట వేస్తున్నటువంటి ఉపాధ్యాయుడు వై వెంకటేశ్వర్లకి రాష్ట్ర ఉత్తమ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు

# మహానంది క్షేత్రంలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

### 15 వేల గాజులతో కామేశ్వరీ అమ్మవారికి విశేష అలంకరణ



**మహానంది సెప్టెంబర్ 04 (నంది పత్రిక):-** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది ఆలయంలో శ్రావణమాసం నాలుగో శుక్రవారాన్ని పురస్కరించుకుని లోకకళ్యాణార్థం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారిని 15,000 ముత్యాల వంటి గాజులతో అత్యంత నయనమనోహరంగా అలంకరించారు. ఈ గాజుల అలంకార సేవను చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# డీఎస్సీ అవకతవకలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్చలకు సిద్ధమేనా.

### సురేష్ యాదవ్.

### వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు.



**నందికొట్కూరు సెప్టెంబర్ 4( నంది పత్రిక)** డీఎస్సీ నోటిఫికేషన్ లో జరిగిన అక్రమాలపై వైసిపి ఉద్యమిస్తే ఎలాంటి అవకతవకలు జరగలేదని వైసీపీ నాయకులు నిరూపించాలని చాలెంజ్ చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్చలకు సిద్ధమేనా అంటూ తమ ప్రభుత్వ పాలనలో పనిచేసే ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారులే డీఎస్సీలో ఎలాంటి అర్హత లేని వారు ఉద్యోగం పొందారాని చేసిన ప్రకటన వాస్తవం కాదా.. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించి రాజీనామా చేయాలని వైసీపీ విద్యార్థి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు వైసీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు డీఎస్సీ పరీక్ష అక్రమాలపై స్పందించి చాలెంజ్ చేసిన మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీ విద్యార్థి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్ మాట్లాడుతూ రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో స్కాముల తప్ప ప్రజా సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలు ఏమి లేవని వారు ఆరోపించారు. ఎన్నికల ముందు 26 వేల తో డియస్సి నోటిఫికేషన్ విడుదల చేస్తానని చెప్పిన టిడిపి నేతలు చంద్రబాబు నారా లోకేష్ అధికారంలోకి వచ్చాక 16 వేల డీఎస్సీ పోస్టులకు కుదించి పరీక్ష నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. నిర్వహించిన డీఎస్సీ లో ఎలాంటి అర్హత లేకున్నా ఉద్యోగాలు పొందడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్రంగా 26 ఉద్యోగాలలో కనీసం టెట్ పరీక్ష కూడా అర్హత లేనివాళ్లు ఉద్యోగం పొందడం జరిగిందని తమ ప్రభుత్వంలో పని చేసే విద్యాశాఖ అధికారులే వెల్లడించారన్న విషయం గుర్తుకు లేదా అంటూ వారు మండిపడ్డారు. డీఎస్సీ అక్రమాలపై వైసిపి ఉద్యమిస్తే అక్రమాలు జరగలేదని చాలెంజ్ చేశావు కదా .. విద్యాశాఖ అధికారులే అక్రమాలు జరిగాయని చెప్పిన రాజీనామా చేయకపోవడం హాస్యస్పదంగా ఉందన్నారు. నిట్ పరీక్షలో లీకేజ్ పై విద్యార్థి యువజన లోకం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమిస్తే కేంద్ర మంత్రి రాజీనామా చేశారని, మంత్రి నారా లోకేష్ మీరు రాజీనామా చేయకపోతే విద్యార్థి యువజన లోకం ఆగ్రహానికి గురికాక తప్పదని వారి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చలేదని యువజన పట్టణ అధ్యక్షులు అబ్దుల్లా, యస్సి సేల్ పట్టణ అధ్యక్షులు చరణ్ తేజ లు విమర్శించారు. మీ పాలనలో స్కాములు తప్ప చేసింది ఏమీ లేదని వారు మండిపడ్డారు. మహిళలకు నెలకు 1500 రూపాయల హామీ ఏమైందని, విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకే ఫీజు రింబర్స్ మెంట్ విడుదల చేయడం లేదన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో నిరుద్యోగ యువత ప్రజలు ఓటుతో కూటమిపాలనకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. డీఎస్సీ పరీక్ష అక్రమాలపై ఎల్లప్పుడు వైసిపి పార్టీ చర్చలకు సిద్ధమే అంటూ మీరు సిద్ధమేనా అంటూ వారు సవాల్ విసిరారు. డి ఎస్సి అక్రమాలపై కూటమి ప్రభుత్వం తమ చిత్తశుద్ధి నిరూపించుకొని జరిగిన అక్రమాలపై మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి విద్యార్థి యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# అచీవర్స్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### విద్యార్థులతో రాత్రివేళ నిర్మాణ పనులు చేయించడంపై సమగ్ర విచారణ జరపాలి

### విద్యార్థులను కూలీలుగా మార్చడం దారుణం

### పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎం.డి రఫీ



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 4 ( నంది పత్రిక )** విద్యార్థులతో రాత్రివేళ నిర్మాణ సామగ్రి మోయించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న నంద్యాల ఎన్జీవోస్ కాలనీలోని అచీవర్స్ స్కూల్ యాజమాన్యంపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎం.డి. రఫీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వేలాది రూపాయలు ఫీజులు చెల్లించి తమ పిల్లలను చదువు, భద్రమైన భవిష్యత్తు కోసం హాస్టల్‌లో చేర్పిస్తుంటే, వారితో రాత్రి 10 గంటల తర్వాత పైపులు, బండరాళ్లు, ఇతర నిర్మాణ సామగ్రి మోయించడం విద్యార్థుల హక్కులను, భద్రతను తుంగలో తొక్కినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల చేతుల్లో పుస్తకాలు ఉండాలి.. నిర్మాణ సామగ్రి కాదు. చదువుకోవాల్సిన విద్యార్థులతో కూలీ పనులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాత్రివేళ నిర్మాణ ప్రదేశంలో విద్యార్థులతో పనులు చేయించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని నిలదీశారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి పాఠశాలను తనిఖీ చేయాలని, విద్యార్థుల నుంచి స్వేచ్ఛగా వివరాలు సేకరించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అది యాజమాన్యానికి పరోక్షంగా మద్దతు ఇచ్చినట్లేనని అన్నారు. విద్యార్థులను నిర్మాణ పనులకు వినియోగించినట్లు విచారణలో తేలితే అచీవర్స్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణలో అధికారులు విఫలమైతే పై.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రఫీ హెచ్చరించారు.



# రేపటి నుంచి 'స్పెషల్ క్యాంపెయిన్ డే'

### కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు

### ఓటరు నమోదు, మార్పులు, సవరణలకు అవకాశం

### కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సెప్టెంబర్ 5, 6వ తేదీల్లో నిర్వహించనున్న 'స్పెషల్ క్యాంపెయిన్ డే'కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కర్నూలు అసెంబ్లీ ఓటరు నమోదు అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం బీఎల్‌వోలు, ఏఈఆర్వోలు, సూపర్‌వైజర్లతో ఈఆర్వో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన కొత్త ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు ఫారం-6 సమర్పించవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు, అనర్హుల పేర్ల తొలగింపునకు ఫారం-7, పేరు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, సవరణలు లేదా నివాస మార్పు కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన యువతతో పాటు ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈఆర్వో సూచించారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో కూడా పరిశీలించుకోవాలని తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ గడువు ఈ నెల 10వ తేదీ వరకు ఉన్నందున అర్హులైన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం

### యువత, జెన్-జెడ్‌తో పాటు అనుభవజ్ఞులైన నాయకులు ముందుకు రావాలి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికలపై పోస్టర్ విడుదల చేసిన క్రాంతి నాయుడు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు యువత, జెన్-జెడ్‌తో పాటు అనుభవజ్ఞులైన నాయకులు ప్రజాసేవకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్, మున్సిపల్ చైర్మన్, మేయర్ తదితర స్థానాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయాలనుకునే అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వివరాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజాసేవే ప్రధాన లక్ష్యమని, అధికారం కోసం కాదు ప్రజల కోసం పనిచేసే నాయకత్వాన్ని స్థానిక స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యమని క్రాంతి నాయుడు బోయ పేర్కొన్నారు. అనుభవజ్ఞుల సేవలను గౌరవిస్తూ, యువ నాయకత్వానికి సముచిత అవకాశాలు కల్పిస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకులను ప్రోత్సహించేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ కట్టుబడి ఉందన్నారు. అభ్యర్థులు తమ వివరాలను 15 సెప్టెంబర్ 2026లోపు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. "పదవి కోసం కాదుఁ ప్రజల కోసం!" అనే నినాదంతో స్థానిక సంస్థల్లో ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిచ్చే బలమైన కాంగ్రెస్ నాయకత్వాన్ని నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత, డిసిసి కమిటీ సభ్యులు షేక్ రియాజుద్దీన్, ఈ లాజరస్, వెల్దుర్తి శేషయ్య, వార్డు ఇన్చార్జి హుస్సేన్ భాష మొదలగు వారు పాల్గొన్నారు.




# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రామభూపాల్ రెడ్డి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్లూరు అర్బన్ పరిధిలోని పెద్దపాడు రోడ్డు ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం కర్నూలు వెంకటరమణ కాలనీలోని తనీష్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు శ్రీల ప్రభుపాదుల వారి 130వ వ్యాస పూజ మహోత్సవ కార్యక్రమంలో కాటసాని రామభూపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక , మాజీ కో-ఆప్షన్ మెంబర్ కృష్ణమూర్తి , రంగారెడ్డి , వార్డు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నంది పత్రిక

శనివారం 05 - 09 -2026

# ఒక్క చుక్క రక్తం.. ఒక నిండు ప్రాణం..!

## రక్తదాతలకు సినీ నటుడు శ్రీకాంత్ అభినందన

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 4 నంది పత్రిక:** రక్తదానం మానవత్వానికి ప్రతీక అని, మహాపుణ్య కార్యమని ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ అన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలు నిజమైన హీరోలని కొనియాడారు. కడప నగరంలోని పీఆర్ఆర్ఎం ఫార్మసీ కళాశాలలో ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రొద్దుటూరుకు చెందిన తెలుగు సినీ నిర్మాత కె. రామకృష్ణ గౌరవ అధ్యక్షుడిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసి, అత్యవసర సమయాల్లో ఎంతోమందికి రక్తాన్ని అందిస్తూ సేవలందిస్తున్న కడప సమాచార పౌర సంబంధాల శాఖలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న పిఎండి సోహైల్ అలీ ఖాన్ ను సినీ నటుడు శ్రీకాంత్ ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను అభినందిస్తూ జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఒక వ్యక్తి చేసే రక్తదానం మరో వ్యక్తి ప్రాణాలను కాపాడే అమూల్యమైన సేవ అని అన్నారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమవుతుందని, సరైన సమయంలో రక్తం అందకపోతే ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అలాంటి సమయంలో రక్తదాతలు అందించే రక్తం ఒక కుటుంబానికి తిరిగి ఆనందాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం.. ఒక మనిషి మరో మనిషికి ఇవ్వగలిగే అత్యంత విలువైన కానుక రక్తం. మనం చేసే రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టగలదు. అందుకే ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానానికి ముందుకు రావాలి” అని శ్రీకాంత్ పిలుపునిచ్చారు.రక్తదానం చేయడంలో ఎలాంటి అపోహలకు కార్యక్రమానికి గౌరవ అధ్యక్షుడిగా హాజరైన సినీ నిర్మాత కె. రామకృష్ణ మాట్లాడుతూ.. రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని, సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. సమాజంలో రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రక్తదాతలు, సామాజిక సేవకులు, ట్రస్ట్ ప్రతినిధులు, వైద్య, విద్యా రంగాలకు చెందిన ప్రముఖులు,



సినీ అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. “రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి.. నిజమైన హీరోలుగా నిలవండి” అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఓటర్ల జాబితా సవరణ పేరుతో సైబర్ మోసాలు...

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఓటర్ల జాబితా సవరణ, ఓటరు కార్డులో పేర్లు, వివరాల మార్పుల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం తెలిపారు.ఎన్నికల సంఘం ప్రతినిధులుగా పరిచయం చేసుకొని, ఓటరు వివరాలు తప్పుగా ఉన్నాయని, దరఖాస్తు తిరస్కరణకు గురైందని చెప్పి సైబర్ నేరగాళు మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.అనంతరం వాట్సాప్ ద్వారా నకిలీ లింకులు, అనుమానాస్పద ఏపీకే ఫైల్స్ పంపించి, తక్కువ మొత్తంలో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలంటూ బ్యాంకు, కార్డు వివరాలు, ఓటీపీ లు సేకరించి నగదు కాజేసే అవకాశం ఉందన్నారు. జిల్లా ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలను ఎస్పీ సూచించారు. వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయవద్దు, డౌన్‌లోడ్ చేయవద్దు.చిన్న మొత్తంలో ఫీజు చెల్లించాలంటూ వచ్చే సందేశాలను నమ్మవద్దు.బ్యాంకు ఖాతా వివరాలు, ఎటిఎం పిన్ , సీవీ వి , పాస్‌వర్డ్, ఓటీపీ వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దు.ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి అధికారిక ఎన్నికల సంఘం సేవలను మాత్రమే వినియోగించాలి.ఓటరు జాబితా సవరణ, పేరు తిరస్కరణ, వివరాల మార్పులు లేదా చేర్పులపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత గ్రామ పంచాయతీ లేదా పట్టణ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్ (బి యల్ ఓ ) ను నేరుగా కలిసి సందేహాలను నివృత్తి చేసుకొని, వివరాలనుధృవీకరించుకోవాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా సందేశాలు వస్తే స్పందించకుండా సంబంధిత అధికారుల ద్వారా నిజ నిర్ధారణ చేసుకోవాలి.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అలాగే సైబరక్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ ద్వారా ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సూచించారు.

# ప్రజల నుంచి మా ప్రభుత్వానికి వంద మార్కులు

## కర్నూలు అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి ఉంది: రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్

**కర్నూలు సిటీ నంది పత్రిక** మా ప్రభుత్వ పాలన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నగరంలో 10వ వార్డులో రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వ పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పనితీరుకు 100 మార్కులు ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రజలు అభినందిస్తున్నారని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న కొత్త లబ్ధిదారులకు త్వరలోనే పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.కర్నూలు నగరంలో డ్రైనేజీ, విద్యుత్, రోడ్లు తదితర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. వార్డు, క్లస్టర్, బూత్ స్థాయి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మెహబూబ్ ఖాన్, హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



**హైకోర్టు బెంచ్‌పై అడ్వకేట్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: మంత్రి టీజీ భరత్** **కర్నూలు:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంలో అడ్వకేట్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని తాను వ్యక్తిగతంగా కలిసి కోరగా, కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుందని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ కూడా హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై స్పష్టత ఇచ్చారని మంత్రి తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు అనేది న్యాయపరమైన ప్రక్రియ, విధానాలకు అనుగుణంగా జరగాల్సిన అంశమని పేర్కొన్నారు. అందువల్ల అడ్వకేట్లు తొందరపడి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం లేదని, ఆందోళనలు చేయకుండా ఓపికగా ఉండాలని మంత్రి టీజీ భరత్ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ పాలనలో హైకోర్టు విషయంలో ఇచ్చిన హామీ అమలు కాలేదని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. కర్నూలు అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**వినాయక చవితి వేడుకల్లో ప్రజలు సహకరించాలి: మంత్రి టీజీ భరత్** : ఈసారి వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కర్నూలులో నీటి లభ్యత తక్కువగా ఉంది. అందువల్ల పెద్ద పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేయకుండా, అందరూ కలిసి చిన్న పరిమాణంలో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ కోరారు. చిన్న మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వినియోగం తక్కువగా ఉండటంతో పాటు, అవసరమైతే ఇంటి వద్దే నిమజ్జనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దండి : రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం.

## చట్టాలపై మరియు మత్తు పదార్థాల వినియోగ అనర్థాలపై అవగాహన సదస్సు.



**నందికొట్కూరు సెప్టెంబర్ 4( నంది పత్రిక )** విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని తాము అనుకున్న లక్ష్యాసాధనకు విద్యార్థులు యువకులు మంచి మార్గంలో నడవాలని రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం విద్యార్థి యువకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోనే టిటిడి ఫంక్షన్ హాల్ నందు చట్టాలపై మరియు మత్తు పదార్థాల వినియోగ అనర్థాలపై డి.ఎస్.పి రామాంజీ నాయక్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంఫాక్ట్ టీం మహేంద్ర, గోపీనాథ్ హాజరయ్యారు. మత్తు పదార్థాల వినియోగంపై జరిగే పర్యావసనాలపై వక్తలు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వారు సూచించారు. అనంతరం సీఐ సుబ్రహ్మణ్యం మహిళల చట్టాలు, మత్తు పదార్థాల వినియోగ అనర్థాలపై, ప్రభుత్వ చర్యలపై, సైబర్ మోసాలు , పోలీస్ అత్యవసర సేవలు వినియోగ ప్రత్యేక డయల్ నంబర్స్ ప్రాముఖ్యతపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ కనబరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎస్ఐలు ఓబులేష్, మల్లికార్జున, నరేంద్ర, మణికంఠ, పట్టణ ఎస్ఐ సురేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, టిడిపి నాయకులు, యువకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవడమే ప్రభుత్వం లక్ష్యం





## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ, ప్రతినిధి సెప్టెంబర్ 4, నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలకు అండగా ఉంటూ, నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి, ఆ హామీని నిలబెట్టుకునే విధంగా దొర్నిపాడు 16వ బ్లాక్ నుంచి కేసీ కెనాల్ ద్వారా తాగునీటిని విడుదల చేయించడం జరిగిందని, ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన సీఎం, మంత్రులు, కలెక్టర్ లకు ప్రత్యేక ధన్యవాదములని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం దొర్నిపాడు 16 వ బ్లాక్ నుండి కె సి కెనాల్ ద్వారా నీటి ప్రవాహన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం16వ బ్లాక్ వద్ద 542 క్యూసెక్కులు, 24వ బ్లాక్ వద్ద 200 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని, ఇప్పటికే ఈ ప్రవాహం 27వ బ్లాక్ వరకు చేరిందన్నారు. ఈ నీరు పంటల సాగు కోసం కాదని, కేవలం తాగునీటి అవసరాల కోసమేనని ప్రజలు, రైతులు గుర్తించాలన్నారు. ఒక్క చుక్క నీరు కూడా వృథా కాకుండా గ్రామాల్లోని చెరువులు, కుంటలను ముందుగా నింపాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. రాబోయే రోజుల్లో వర్షాలు కురిసి నీటి మట్టం పెరిగితే, తప్పకుండా వ్యవసాయానికి కూడా నీరందేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.







# వెంకటగిరి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం

## బేతంచెర్ల ఎంపిపి బుగ్గన నాగ భూషణం రెడ్డి.



**బేతంచెర్ల సెప్టెంబర్ 4 ( నంది పత్రిక )** బేతంచెర్ల మండల పరిధి లోని వెంకటగిరి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించి నట్లు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి శుక్రవారం తెలిపారు.గ్రామ సమీపంలో గోరుకల్లు రిజర్వాయర్ స్టోరేజ్ ట్యాంకు ఉన్నప్పటికీ,అక్కడి నుంచి గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ వరకు పైప్‌లైన్ లేక పోవడంతో, తాగునీటి సమస్య ఏర్పడింది. వెంకటగిరి గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న ఎంపీపీ మండల నిధుల నుంచి 5 లక్షల రూపాయలు కేటాయించి పైప్‌లైన్,మోటారు,విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు.దీంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



**శ్రీశైలం సెప్టెంబరు04(నంది పత్రిక)** లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి (04.09.2026) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకృతురాలైనా కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# ఆళ్లగడ్డలో మహిళా ఓటర్లదే హవా



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 4 నంది పత్రిక** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 35, 452 ఓటర్లు ఉన్నారని కమిషనర్ కిశోర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్ల వివరాలను ఆయన వెల్లడించారు. ఆళ్లగడ్డ, పడకండ్ల పాలసాగరం, పెద్ద చింతకుంట, పి నాగిరెడ్డి పల్లె గ్రామాల పరిధిలో మొత్తం 32 వార్డులుగా విభజించినట్లు తెలిపారు. అత్యధిక సంఖ్యలో మహిళా ఓటర్లు 18,510 పదిమంది ఉండగా, పురుష ఓటర్లు 16,940 మంది, అదర్స్ ఇద్దరు ఉన్నారన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 64 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ కిశోర్ వివరించారు.

# గోకుల కృష్ణ స్వామి దేవాలయం స్వామివారిని దర్శించుకున్న ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీనివాసరావు

## డీఎస్పీని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 4 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ గోకుల కృష్ణ స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డిఎస్పి ఏ శ్రీనివాసరావు ఆలయానికి చేరుకున్న ఆయనకుఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా డి.ఎస్.పి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి మూలవిరాట్ కు విశేష పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా డీఎస్పీని శాలువా పూలమాలతో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోనగాని నాగేశ్వరరావు, ధర్మకర్త(ట్రస్టీ )పసల బంగారు రాము యాదవ్, కోశాధికారి వెంకటసుబ్బయ్య, సేవా కార్యకర్తలు లక్ష్మయ్య, కృష్ణయ్య, భాస్కర్, సూలం నరసింహుడు, ఈవెంట్ ఆర్గనైజర్ మల్లికార్జున యాదవ్ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను గురించి కమిటీ సభ్యులు ఆయనకు తెలిపారు.

# శ్రీశైలం దేవస్థానంలోసమీక్షా సమావేశం



**శ్రీశైలం సెప్టెంబరు04(నంది పత్రిక)** పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా ( 04.09.2026) దేవస్థాన పరిపాలనా సంబంధి అంశాలపై కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఎస్.చంద్రశేఖర్, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం, వసతి సదుపాయం, రెవెన్యూ తదితర విభాగాలకు సంబంధించిన అంశాలతో పాటు పలు పరిపాలనా అంశాలను కూడా కార్యనిర్వహణాధికారివారు సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ అన్ని విభాగాలు కూడా ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకనుగుణంగా ఆయా మౌలికసదుపాయాలు కల్పించేందుకు ఇంజనీరింగ్ విభాగం వారు శాస్త్రీయ అంశాల ఆధారంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అనంతరం సమీపభవిష్యత్తులో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు. ముఖ్యంగా అన్ని నిర్మాణ పనులను కూడా సకాలంలో పూర్తి అయ్యేవిధంగా పనుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అదేవిధంగా నిర్మాణాలకు నాణ్యమైన మెటీరియలును వాడాలన్నారు. అదేవిధంగా పనులలో తప్పనిసరిగా పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ విభాగాధికారులందరు కూడా ఎప్పటికప్పుడు వారివారి విభాగాల సిబ్బందికి తగు దిశానిర్దేశం చేస్తూ సమన్వయంతో విధులను నిర్వర్తింపజేయాలన్నారు ఉద్యోగులందరు కూడా జవాబుదారితనంతో విధులు నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా విధినిర్వహణలో పారదర్శకత ఎంతో ముఖ్యమన్నారు.క్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి కూడా తనయాత్ర పూర్తి సంతృప్తినివ్వాలన్నారు. ఆ విధంగా సిబ్బంది అందరు కూడా కృషి చేయాలన్నారు. క్షేత్రపరిధిలో పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. అదేవిధంగా దేవస్థానం గదులు, కాటేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేవిధంగా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. అన్ని గదులు, కాటేజీలలో కూడా ఫ్యాన్లు, ఏసి మిషన్లు సజావుగా పనిచేసేవిధంగా అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. క్షేత్రపరిధిలోని శౌచాలయాల నిర్వహణను కూడా రోజువారిగా పర్యవేక్షిస్తుండాలన్నారు. ముఖ్యంగా అవసరమైన మరమ్మతులను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. అన్ని భవనాలలో కూడా ఎలక్ట్రికల్ వైరింగులను క్షుణ్ణంగా పరిశీలిస్తుండాలన్నారు.

# కల్వల గ్రామంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు







శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కల్వల గ్రామంలో శుక్రవారం ఆధ్యాత్మిక సందడి. యాదవ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అన్నదానం, శ్రీకృష్ణుడి శోభాయాత్ర, కోలాట ప్రదర్శనలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలుస్థానిక మండపంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి వేద మంత్రోచ్ఛరణల నడుమ విశేష పూజలు నిర్వహించి. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు. అనంతరం భక్తుల కోసం నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారిశాల వద్ద ప్రారంభమైన ఊరేగింపు గ్రామపంచాయతీ కార్యాలయం,ద్ద దేవాలయ ప్రాంగణం, చేరుకుంది. శోభాయాత్రలో చిన్నారులు, బాలికలు ప్రదర్శించిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీధుల వెంట భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి మంగళహారతులు సమర్పించారు. మహిళలు ఇళ్ల ముందు స్వామివారికి నైవేద్యాలు సమర్పించి భక్తిని చాటుకున్నారు. శోభాయాత్ర అనంతరం స్థానిక అంజనేయస్వామి దేవాలయం వద్ద ఉట్టి కొట్టే సమయంలో ఉత్సాహభరితంగా జరిగింది. యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీపడగా, వీక్షించడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. దీనితో ఆలయాలు కృష్ణనామస్మరణతో మార్మోగాయి.ఈ కార్యక్రమంలో గుట్టయ్య, నర్సయ్య, శ్రీను, రవి,రాములు,యాదయ్య, మల్లయ్య, నాగేందర్, యాకాంతం, శ్రీనివాస్,గుట్టయ్య, యాకన్న వెంకటయ్య, వెంకన్న, మనోజ్ , క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 4 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ గోకుల కృష్ణ స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి మూలవిరాట్ కు విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నాగేశ్వరరావు, కమిటీ బృందం మాట్లాడుతూ .. ఈ ఏడాది గోకుల కృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, గోమాతకు పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.పూజలలో పాల్గొన్న భక్తులకు శ్రీకృష్ణుని తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగిందన్నారు. ఈరోజు రాత్రి స్వామివారి పవళింపు సేవ, రేపు ఉట్టి కొట్టే కార్యక్రమం, గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ముఖ్య నేత, న్యాయవాది బోరెడ్డి లక్ష్మీ రెడ్డి దంపతులు శ్రీ కృష్ణ భగవానుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఆయనను పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆలయ కమిటీ అధ్యక్షుడు గోనగాని నాగేశ్వరరావు, ధర్మకర్త(ట్రస్టీ )పసల బంగారు రాము యాదవ్, కోశాధికారి వెంకటసుబ్బయ్య, సేవా కార్యకర్తలు లక్ష్మయ్య, కృష్ణయ్య, భాస్కర్, సూలం నరసింహుడు, ఈవెంట్ ఆర్గనైజర్ మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# హౌసింగ్ ఫైనాన్స్ వేధింపులు తాళలేక పురుగుల మందు త్రాగిన రైతు



**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూరు మండలం నల్లకాల్వ గ్రామం కి చెందిన బోయ నాగలింగం వయసు 46 సంవత్సరాలు అయనకు భార్య నలుగురు ఆడ పిల్లలు, వృత్తి వ్యవసాయం మరియు టిఫిన్ సెంటర్ నడిపిస్తు జీవనం సాగిస్తుండగా నిన్న అనగా 3వ తేదీ నాడు తన పొలం లొ ఉదయం పురుగుల మందు త్రాగి ఇంటికి వచ్చి తూలుతుండగా ఇంటి ప్రక్కన వున్న వ్యక్తులకి అనుమానం వచ్చి ప్రశ్నించగా ఆప్టాస్ హోమ్ లోన్ ఫైనాన్స్ ఆత్మకూరు ఆఫీస్ వాళ్ళు నన్ను గత కొద్దిరోజుల నుండి ఎనిమిది లక్షలు వరకు ఇంటిపైన లోన్ తీసుకొని సంవత్సరశీ నుండి కట్టుకుంటూ వస్తున్నాని గత మూడు నెలలు పొలం పండలేదు టిఫన్ సెంటర్తోనే నా ఇల్లు గడుస్తుందని, అర్థం చేసుకోండి అని వేడుకొని త్వరలో కడతానని చెప్పగా అందుకు రికవరీ ఏజెంట్స్ మూడు కంతలు బకాయి వుంది అని, డబ్బులు కట్టమని,నన్ను నా భార్య తో గొడవ పడి నీ ఇల్లు జాప్తు చేస్తామని రౌడీల్లా ప్రవర్తిస్తూ, దుషిస్తూ నేను లేని సమయం లో నా బార్య అని చూడకుండా భూతులతో అనరాని మాటలు అంటున్నారని దానికి మనోవేదనతో గుర్రై పురుగుల మందు త్రాగానని తెలిపాడు , విషయం తెలుసుకున్న భార్య ఇంటి ప్రక్కవారు హుటాహుటిన ఆత్మకూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లారు. అక్కడ వున్నా డాక్టర్ తీవ్రంగా శ్రమించి పురుగుల మందు కక్కించగా ఐనా కూడా కోలుకోవడం లేదు అని తెలుసుకొని కర్నూలు పెద్దాసుపత్రి కి తరలించాలని 108 వాహనంలో కర్నూలు గవర్నమెంట్ పెద్దాసుపత్రికి తరలించారు . భార్య కన్నీరు పెట్టుకుంటూ నా భర్త ని కాపాడండి నాకు నాలుగురు ఆడపిల్లలు మా అయన లేకుంటే నేను బ్రతకలేను అంటూ ఏడుస్తూ అక్కడ చూస్తూ వున్నా వాళ్లకి కంటతడి పెటించింది..ప్రస్తుతం అయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు సమాచారం ఇచ్చారు.ఇప్పటికైనా పుట్టగొడుగుల వెలుస్తు ఇష్టం వచ్చినట్టు వడ్డీలు, చక్ర వడ్డీలు కటించుకుంటూ ఎక్కువ డబ్బులు ఇస్తాం అని ఆకార్షిస్తూ ప్రజల రక్తం తాగుతు వాళ్ల మరణానికి కారణం అవుతున్న ప్రైవేట్ హోమ్ ఫైనాన్స్ కంపెనీల పై ఆర్.బి.ఐ మార్గదర్శకాలు పాటించేలా పరిమితులు దాటి వసూలకి వెళ్తే పలు సెక్షన్ల కింద కేసులు పెట్టాలని, అలాంటి రికవరీ ఏజెంట్స కానీ ఫైనాన్సీయర్స్ పై కాని పోలీసులు చొరవ తీసుకొని మరల ఇలాంటివి పునరావృతం కాకుండ అందరి ప్రైవేట్ ఫైనాన్స్ వాళ్లని ప్రతి పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులతో వీళ్లని పిలిపించి తగిన సూచనలు, క్రమశిక్షణతో వ్యవహరించేలా క్లాస్సెస్ తీసుకోవాలని .. రికవరీ కి వెళ్ళేముందు పోలీస్ స్టేషన్ లో కచ్చితంగా వాళ్ల వివరాలు ఇచ్చి పరిమితో కూడిన వ్యక్తులు, ఏ గొడవ చేయకుండా లీగల్ ఒక ప్రాసెస్గ మాత్రమే వెళ్లాలని ప్రజలందరూ గట్టిగ కోరుకుంటున్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లక్ష్మణ్ నాయక్



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (నంది పత్రిక ):**గతంలో పనిచేసిన కైప, బేతంచర్ల, రాయమాల్పురం పాఠశాలలో దాదాపు 30 మంది విద్యార్తులను నవోదయ పాఠశాలలో చేర్పించారు.నంద్యాల ఎంపీపీ మరియు ఎంపిడిఓ సహకారంతో మండల పరిషత్ నిధులు తొమ్మిది లక్షలు ద్వారా రాయమాల్పురం పాఠశాలకు కిచెన్ రూమ్, వరండా నిర్మించి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడం జరిగినది.రాయమాల్పురం గ్రామ పెద్దలు,పూర్వ విద్యార్థులు,దాతల సహకారంతో రెండు లక్షలు మరియు స్వయంగా 20000 పాఠశాలకు ఖర్చు చేయడం జరిగినది.పాఠశాల మ్యాగజైన్ ముద్రించి పాఠశాల సౌకర్యాలు, ఆంగ్ల మీడియం పై డోర్ టు డోర్ ప్రచారం చేసి గత ఏడాది కంటే ఈ సంవత్సరం 31 మంది (మొత్తం 80) విద్యార్తులను ఎక్కువగా నమోదు చేయడం జరిగినది.లీప్,దీక్ష,ప్రశస్త, ఐగాట్ తదితర యాప్ లలో సకాలంలో అప్లోడ్ చేయడం జరిగినది.2012 న రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 10 సార్లు రక్తదానం చేసినందుకు లక్ష్మణ్ నాయక్ కు షీల్డ్ ప్రశంసా పత్రం రిటైర్డ్ డీజీపీ డా.నాయక్ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణా రెడ్డి ప్రముఖ వైద్యులు శ్రీనివాస్ నాయక్ చేతుల మీదుగా అందుకోవడం జరిగినది.నెహ్రూ యువ కేంద్రం కర్నూలు వారి సౌజన్యంతో కృషి యువజన సంఘం మహానంది ఫారం లో 2009 న స్థాపించడం జరిగినది దానికి గౌరవ సలహాదారులుగా ఉంటూ పలు రక్తదానం చేస్తూ చేయిస్తూ సాంఘిక, సామాజిక, ఆర్థిక అంశాల్లో తమవంతు పాత్ర పోషించడం జరిగినది.మహానంది ఫారం లో మారెమ్మ తల్లి దేవస్థానము దాతల ద్వారా కట్టించడం జరిగినది.ఈ గుడి మహానంది గాజులపల్లి మెయిన్ రోడ్డులో ఉంది.2009 లో కె.బొల్లవరం పాఠశాలలో 3వ తరగతి చదివే నీరుపేద బదిరుని కుమార్తె చిన్నారి మధుమతి గొంతులో కనతి తో బాధపడుతుండగా నంద్యాల మధుమని ఆసుపత్రి డా.మధుసూదన రావు తో మాట్లాడి ఉచితంగా శస్త్రచికిత్స చేపించడం జరిగినది.2019 లో జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వారు సేవలను గుర్తించి అంబేద్కర్ సేవరత్న అవార్డు ఇవ్వడం జరిగినది.2010 లో వెంగళరెడ్డి పేట గ్రామానికి చెందిన 4 సంవత్సరాల బుడతడు మహేష్ ఏకధాటిగా 6 గంటలు నీటిలో ఈత కొట్టి రికార్డు కొట్టాడు ప్రతిభను గుర్తించి అప్పటి కలెక్టర్ రామ్ శంకర్ నాయక్ తో ప్రశంశలు కురిపించారు చిన్నారికి ఉచిత విద్యను అందింపజేశారు.గాజులపల్లి మెట్ట పాఠశాలలో పనిచేయడం జరిగినది.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించినందుకు కలెక్టర్, డిఇఓ కి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి.. శివ రామానంద మందిరంలో పూజలు



**చాగలమర్రి సెప్టెంబర్ 4 నంది పత్రిక** శ్రీకృష్ణ భగవానుడి జన్మదిన వేడుక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం శివరామ నంద స్వామి ఆలయంలో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వివిధ భక్త కమిటీల నిర్వాహకులు, భక్తులు ఎంతో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ మందిరాల్లో, వైష్ణవ ఆలయంలో, ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు గీతా సారాంశం, శ్రీకృష్ణ భగవానుడి జీవితం వివరించారు. వివిధ ఆధ్యాత్మిక మహిళా బృందాల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు కోలాటంతో పాటు శ్రీకృష్ణ, గోపికలు, రాధా, వేషధారణలు ప్రదర్శించారు. నంద్యాల మహిళా బృందం వేసిన కోలాటం పలువురిని ఆకర్షించాయి.

# శ్రీశైలం దేవస్థానంలోసామూహిక వరలక్ష్మీ వ్రతములు





**ధర్మప్రచారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు**

**వ్రతంలో పాల్గొన 1700 మందికి పైగా భక్తులు**

**సామూహిక వరలక్ష్మీవ్రతంలో ప్రత్యేకంగా చెంచు గిరిజనులకు అవకాశం.**

**వ్రతంలో పాల్గొన్న 1233 మందికి పైగా చెంచు గిరిజనులు**

**వ్రతాన్ని జరిపించుకున్న దాదాపు 500 మంది ఇతర భక్తులు**

**వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్న ప్రసాదాల ఏర్పాట్లు**

శ్రీశైలం సెప్టెంబరు04(నంది పత్రిక) ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం శ్రావణ నాలుగవ శుక్రవారమైన (04.09.2026) ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించింది. గత శ్రావణ రెండవ శుక్రవారం మరియు మూడవ శుక్రవారాలలో కూడా ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించబడ్డాయి.ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు జరిపించబడిన ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు చెంచు గిరిజన భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. నంద్యాల, ప్రకాశం, పల్నాడు జిల్లాలోని పలు చెంచుగూడాలకు చెందిన 1233 మంది గిరిజన చెంచు భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు. కాగా పల్నాడు జిల్లా నుండి వెల్దుర్తి, మాచర్ల, దుర్గి, గొల్లపల్లి మండలాలోని 27 గ్రామాలకు చెందిన 368 మంది చెంచు భక్తులు, నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ, కొత్తపల్లి మరియు ఆత్మకూరు మండలాలలోని 17 గ్రామాలకు చెందిన 309 మంది మరియు మార్కాపురం జిల్లాలోని పుల్లలచెరువు, దోర్నాల మరియు యర్రగొండపాలెం మండలాలలోని పలు గ్రామాలకు చెందిన 556 మంది చెంచు గిరిజన భక్తులు ఈ వ్రతంలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా స్థానిక చెంచుగిరిజన భక్తులు కూడా పాల్గొన్నారు. అదేవిధంగా దాదాపు 500 మంది ఇతర భక్తులు కూడా ఈ వ్రతాన్ని జరిపించుకోవడం జరిగింది. ఈ సామూహిక వ్రతనిర్వహణలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీయం. శ్రీనివాసరావు దంపతులు, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, పలువురు పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక ఐ.టి.డి.ఏ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ ఎ. సురేష్‌కుమార్, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ కె.పి. నాయక్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీ కె.జి. నాయక్, పలువురు ఐ.టి.డి.ఏ. సిబ్బంది కూడా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. కాగా ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికోసం వేరువేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది. వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ, పూలు, గాజులు, కంకణాలు, వృక్షప్రసాదంగా తులసి మొక్క, పుస్తక ప్రసాదంగా శ్రీశైలప్రభ మాసపత్రిక, మూడు రకాల ప్రసాదాలు అందజేయబడ్డాయి. అమ్మవారి శేషవస్త్రాలను కూడా అందజేయడం జరిగింది. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేపు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్తవిధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం అర్చకస్వాములు వ్రతకథను పఠించి వ్రతమహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు. చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది.వ్రతానంతరం భక్తులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించబడింది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు భక్తులందరికీ అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మన వైదికసంప్రదాయంలో శ్రావణ మాసాన వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించడం సంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఈ శ్రావణమాసం సర్వదేవతా ప్రీతికరంగా చెప్పబడుతోందన్నారు. ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం ఈ వరలక్ష్మీవ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతంలో గిరిజన చెంచు సోదరీమణులకు అవకాశం కల్పించామన్నారు. చెంచు ముత్తైదువులను ఎంపిక చేయడంలో ఐ.టి.డి.ఏ అధికారులు మరియు వారి సిబ్బంది ఎంతగానో సహకరించారన్నారు. ఈ సందర్భంగా ఐ.టి.డి.ఎ అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు. ఇంకా వారు మాట్లాడుతూ చెంచుల సంస్కృతి సంప్రదాయాలలో శ్రీశైలమహాక్షేత్రానికి ఎంతో ప్రత్యేకస్థానం ఉందన్నారు. గిరిజన చెంచులు మల్లికార్జునస్వామివారిని తమ అల్లునిగా, భ్రమరాంబాదేవి అమ్మవారిని తమ కూతురిగా భావిస్తారన్నారు. ఈ సామూహిక వ్రత కార్యక్రమములో అధికసంఖ్యలో భక్తులు పాల్గొనడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారు మహాశక్తి స్వరూపిణి శ్రీభ్రమరాంబాదేవివారు స్వయంవ్యక్తంగా వెలసిన శ్రీశైలమహాక్షేత్రంలో వరలక్ష్మీవ్రతాన్ని జరిపించుకునే వారందరు కూడా ఎంతో అదృష్టవంతులన్నారు. అందరికీ శ్రేయస్సు కలుగుతుందన్నారు. ఐ.టి.డి.ఎ. అధికారులు మాట్లాడుతూ గిరిజన చెంచు భక్తులను వ్రతాలకు ప్రత్యేకంగా ఆహ్వానించడం పట్ల దేవస్థానానికి ధన్యవాదాలు తెలియజేశారు. మూడు జిల్లాలలోని పలుగూడెముల నుండి గిరిజన చెంచు భక్తులు ఈ వ్రతానికి తొడ్కొని రావడం జరిగిందన్నారు. కాగా భక్తులందరూ వ్రతక్రియను సౌకర్యవంతంగా వీక్షించేందుకు వీలుగా చంద్రవతి కల్యాణమండపంలో ఎల్.ఈ.డి స్క్రీన్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.





# శ్రీశైలం నుండి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నా నోరుమెదపని ప్రభుత్వం.

**ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల పట్ల సవతి తల్లి ప్రేమను మాని తక్షణం నింపాల్సిందే.**

**బోర్లు ఎండిపోతున్నందున కే.సి.కెనాల్ క్రింది 13 చెరువులను తక్షణం నింపాల్సిందే.**

**వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి డిమాండ్.**

కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 04 ఎల్ నినో ప్రభావంతో వర్షాలు అతి తక్కువగా కురవడంతో శ్రీశైలం జలాశయంలో నీరు తక్కువగా ఉన్నప్పటికీ తెలంగాణా ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేర నీటిని నిరాటంకంగా తరలిస్తున్నప్పటికీ కనీసం నోరు మెదపకుండా...కనీసం కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కే ఆర్ ఎమ్ బి) కు పిర్యాదు చేయకుండా కాలయాపన చేస్తుండడం పట్ల రాయలసీమ రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్త పరుస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సబ్బారెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తపరిచారు. చాపాడు లో శుక్రవారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం జలాశయంలో 870 అడుగులు అంటే కేవలం 142 టిఎంసీల నీరు మాత్రమే ఉందని,శ్రీశైలంలోకి కేవలం 5,961 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తోందన్నారు.ఒక వైపు తెలంగాణా ప్రభుత్వం విద్యుత్ కోసం శ్రీశైలం నీటిని నిరాటంకంగా తరలిస్తున్నా వాటిని ఆపేందుకు కనీస చర్యలు తీసుకోక పోగా ... రాయలసీమ ప్రాజెక్టులైన వెలుగోడు,గోరు కల్లు, గండి కోట తదితర ప్రాజెక్టులకు, వెలుగోడు ద్వారా ఎస్సార్ -1,2 లతో పాటు బ్రహ్మం సాగర్ కు పెద్ద ఎత్తున నీరిచ్చి వేగంగా నింపేందుకు చర్యలు తీసుకోకపోవడం పట్ల 'సీమ' రైతాంగం ఆవేదన వ్యక్తపరుస్తోందన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు రోజుకు కేవలం 48 వేలకు క్యూసెక్కుల నీరు మాత్రమే ఇవ్వడం ఏమిటని?ప్రశ్నిస్తూ రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదలను పెంచి తక్షణం నింపాలని ఆయన డిమాండ్ చేశారు.శ్రీశైలం నుండి వెలుగొండ ప్రాజెక్టు కు వరద సమయంలోనే నీరు తీసుకెళ్లాల్సి ఉండగా నీరు తక్కువగా ఉన్న సంక్లిష్ట సమయంలో పొజెక్టును ప్రారంబించి శ్రీశైలం నీటిని రోజుకు 5,000 క్యూసెక్కులు తరలించి ఆర్భాటాలు చేయడం సరికాదన్నారు. కె.సికెనాల్ ఆయకట్టు ప్రాశీతంలో బోర్లు ఎండిపోయి రైతాంగం పరిస్థితి దయనీయంగా తయారైందని...బోర్లలో నీరు పెరగక పోతే రైతాంగం పరిస్థితి ప్రశ్నార్థకమేనన్నారు. తాగునీటి పేరుతో కె.సి.కెనాల్ కు అరకోరగా నీరిస్తే ఏమాత్రం ఉపయోగంలేదని,కె.సికెనాల్ క్రింది ఆయకట్టు ప్రాశీతంలో భూగర్భజలాలు పెరిగేందుకు, త్రాగునీటికి ఇబ్బందులేకుండా ఉండేందుకు కనీసం 15, 20 రోజులు రోజుకు 1,500 క్యూసెక్కుల నీరిచ్చి వైయస్సార్ జిల్లా లో కె.సి కెనాల్ క్రింది 13 చెరువులను పూర్తిగా నింపాల్సిందేనని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమ పట్ల సవతి తల్లి ప్రేమను మాని ప్రాజెక్టులకు ఎక్కువగా నీరిచ్చి వేగవంతంగా నింపాల్సిందేనని,తెలంగాణా విద్యుత్ పేర పెద్ద ఎత్తున తరలిస్తున్న నీటిపై కెఆర్ ఎంబి కి తక్షణం పిర్యాదు చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.లేకుంటే రాయలసీమ రైతాంగం దృష్టిలో రైతు వ్యతిరేకులుగా మిగిలి పోక తప్పదని, రైతాంగం ఉద్యమాలు తప్పవని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో వైయస్సార్ సిపి నేతలు చీపాడు -2 మాజీ ఎంపీటీసి దాసరి మహేశ్ యాదవ్,జ్యేష్ఠాది శాంత రాజు,గోపిరెడ్డి మహేశ్వరెడ్డి లు పాల్గొన్నారు.



## గోకుల కృష్ణ స్వామివారిని దర్శించుకున్న పట్టణ ఎస్ఐ పీరయ్య



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 4 నంది పత్రికఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ గోకుల కృష్ణ స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ ఎస్ఐ పీరయ్య ఆలయానికి చేరుకున్న ఆయనకుఆలయ కమిటీ ఆధ్వర్యంలోస్వాగతం పలికారు.శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ఎస్సై స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి మూలవిరాట్ కు విశేష పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఎస్ఐ పీరయ్యను శాలువా పూలమాలతో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోనగాని నాగేశ్వరరావు, ధర్మకర్త(ట్రస్టీ )పసల బంగారు రాము యాదవ్, కోశాధికారి వెంకటసుబ్బయ్య, సేవా కార్యకర్తలు లక్ష్మయ్య, కృష్ణయ్య, భాస్కర్, సూలం నరసింహుడు, ఈవెంట్ ఆర్గనైజర్ మల్లికార్జున యాదవ్ ఘనంగా సత్కరించారు తనను సన్మానించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు,

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 4: నంది పత్రిక ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నూతన క్యాంపు కార్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు అందరికి సౌభాగ్యం, ఆనందం, ఆరోగ్యం, విజయాలు కలగాలని కోరుకుంటూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తరపున ఏలూరు పార్లమెంట్ ప్రజలకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మెరుగైన రహదారి వ్యవస్థ అత్యంత కీలకం...

**రూ.1.50 కోట్ల సాస్కీ నిధులతో నిర్మించనున్న రెండు బీటీ రోడ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బండారు...**

**ఆలమూరులో రూ.80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**



కొత్తపేట బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 4 నంది పత్రిక గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మెరుగైన రహదారి వ్యవస్థ అత్యంత కీలకమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదలకు రహదారులు తోడ్పడతాయని తెలిపారు. శుక్రవారం ఆయన నియోజకవర్గంలోని దేవరపల్లి, ఆలమూరు గ్రామాల్లో రూ.1.50కోట్ల సాస్కీ నిధులతో చేపట్టిన రెండు బీటీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. తొలుత రూ.60లక్షలతో నిర్మించనున్న దేవరపల్లి శివారు మట్టలదొడ్డి రహదారికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం రూ.90 లక్షలతో ఆలమూరు పల్లిపేట నుంచి సూర్యారావుపేట వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. తదుపరి ఆలమూరులో రూ. 80 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రహదారులను ప్రారంభించారు.



## గుంటూరు బాలిక కిడ్నాప్ కేసు.. నిందితుడు జాన్ సైదా హర్యానాలో అరెస్ట్

గుంటూరు బాలిక కిడ్నాప్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన షేక్ జాన్ సైదాను పోలీసులు హర్యానాలో అరెస్ట్ చేశారు. మూడు నెలలుగా బాలిక ఆచూకీ లభించకపోవడంపై హైకోర్టు తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, పోలీసులు ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిందితుడిని పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే, గుంటూరులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల బాలికను షేక్ జాన్ సైదా (రబ్బానీ) ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకుని, మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. తన కుమార్తె అపహరణకు గురైందని, ఆమెను తమకు అప్పగించేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ బాలిక తండ్రి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ తుహిన్ కుమార్ ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది. మూడు నెలలు గడిచినా బాలిక ఆచూకీ కనిపెట్టలేకపోవడం పోలీసుల వైఫల్యమేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఇలాంటి పోలీసులు ఉండటం ప్రభుత్వానికి సిగ్గుచేటు" అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌ను పోలీస్ స్టేషన్‌లోకి రాకుండా అడ్డుకోవడంలో చూపిన శ్రద్ధ, బాలికను రక్షించడంలో ఎందుకు చూపలేకపోయారని న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది.

# ఎ.పి. రివర్స్ బయర్ సెల్లర్ మీట్ ని సద్వినియోగం చేసుకోండి

## ఎమ్.ఎస్.ఎం.ఇ. లకు శాసనసభ్యులు గద్దె రామమోహన్ పిలుపు

**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 4 నంది పత్రిక**

ఈ నెల 7,8 తేదీలలో విజయవాడ నోవోటెల్ హోటల్లో జరగనున్న 'ఎ.పి. రివర్స్ బయర్ సెల్లర్ మీట్' ని రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు ( ఎం ఎస్ ఎం ఈ ఎస్) సద్వినియోగం చేసుకోవాలని తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ కోరారు. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖకు చెందిన ఎ.పి. రివర్స్ బయర్ సెల్లర్ మీట్ 2026 నిర్వాహకులు శుక్రవారంనాడు తూర్పు శాసనసభ్యుని కార్యాలయంలో గద్దె రామమోహన్ ను కలిసి ఈ నెల 7,8 తేదీలలో ఆంధ్రప్రదేశ్ ఎం.ఎస్.ఎం.ఇ.ల ఎగుమతుల అభివృద్ధిలో ( ఏపీ ఎం ఎక్స్ డి పి ) భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని ఎం.ఎస్.ఎమ్.ఇ. అభివృద్ధి కార్పొరేషన్ మరియు 'ఇండియా చిన్న పరిశ్రమల ఫోరమ్' సంయుక్తంగా ఈ మీటింగ్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గద్దె రామమోహన్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రామమోహన్ మాట్లాడుతూ విజయవాడ ఎప్పటినుంచో పారిశ్రామికవేత్తలకు, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలకు ఒక ముఖ్యమైన కేంద్రంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు ( ఎం ఎస్ ఎం ఈ ఎస్) అంతర్జాతీయ మార్కెట్లతో నేరుగా అనుసంధానం కావడానికి విజయవాడ ఒక వేదికగా మారడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఎ.పి. రివర్స్ బయర్ సెల్లర్ మీట్ - 2026 ద్వారా మన పారిశ్రామికవేత్తలు అంతర్జాతీయ కొనుగోలుదారులతో నేరుగా చర్చలు జరపడం, కొత్త మార్కెట్లను అర్థం చేసుకోవడం, అలాగే దీర్ఘకాలిక వ్యాపార సంబంధాలను ఏర్పరచుకోవడం లాంటి కార్యక్రమాలను చేపట్టవచ్చని, తద్వారా తమ వ్యాపారాలను, ఎగుమతులను విస్తరించుకునే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కనక ఈ రివర్స్ బయర్, సెల్లర్ మీట్-2026ను ఆంధ్రప్రదేశ్‌లోని సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల యజమానులంతా తప్పనిసరిగా పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన 'ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త' నిజమవ్వాలంటే, ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టుబడుల ద్వారా వ్యాపారాభివృద్ధి, జీవనోపాధి, ఆర్థిక స్వావలంబన దిశగా ముఖ్యమంత్రి ఎన్నో ఆలోచనలు చేస్తున్నారని, ఎన్నో కార్యక్రమాలను రూపొందిస్తున్నారని గద్దె రామమోహన్ వివరించారు. రాష్ట్రంలో మరిన్ని కుటుంబాలు వ్యాపారాలను స్థాపించి, వాటిని అభివృద్ధి చేసుకునేలా అవకాశాలు కల్పించడం ద్వారా వ్యక్తిగత వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, స్థానిక సరఫరా వ్యవస్థలు బలోపేతమవుతాయని, పెట్టుబడులు పెరుగుతాయని శాసనసభ్యులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎం.ఎస్.ఎం.ఇ.ల ఎగుమతుల అభివృద్ధి కార్యక్రమము ( ఏపిఎం ఎక్స్ డి పి) చేపట్టే సమావేశాలు మన ఎం ఎస్ ఎం ఈ లకు అవసరమైన పరిజ్ఞానం, ఆత్మవిశ్వాసం, మార్కెట్ పరిచయం మరియు అంతర్జాతీయ అనుసంధానాలను ఏర్పరుస్తాయని,



తమ వ్యాపారాలను విస్తరించుకునేందుకు అవకాశాలు కల్పిస్తాయని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ కొనుగోలుదారులను విజయవాడకు హృదయ పూర్వక స్వాగతం పలుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న అన్ని చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల ఫలప్రదమై, విజయవంతమైన దీర్ఘకాలిక వ్యాపార భాగస్వామ్యాలు ఏర్పడాలని ఆకాంక్షిస్తున్నట్లు గద్దె రామామోహన్ చెప్పారు.

# లోకానికి వెలుగులు నింపిన శ్రీకృష్ణ పరమాత్ముడు

## ఇస్కాన్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## కృష్ణ భగవానుని దర్శించుకున్న జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు

## లోకమంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష



**విశాఖపట్నం, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 4 నంది పత్రిక:** లోకానికి వెలుగులు నింపడంతో పాటు ప్రతి జీవి సంతోషంగా, ధర్మబద్ధంగా జీవించే మార్గాన్ని చూపిన శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, డాక్‌యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబులి ఆకాంక్షించారు.శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా విశాఖపట్నంలోని సాగర్ నగర్ ఇస్కాన్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో గంట్ల శ్రీనుబాబు దంపతులు పాల్గొని శ్రీకృష్ణ భగవానుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, భజనలు, కీర్తనల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు వీరు పొందారు.ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం మానవాళికి ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ, ప్రేమ, సేవా భావాలకు మార్గదర్శకమన్నారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణ పరమాత్ముడు మానవాళికి అందించిన సందేశం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, దేశం శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. లోకమంతా సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని శ్రీకృష్ణ పరమాత్ముని ప్రార్థించినట్లు తెలిపారు. ఇస్కాన్ ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కృష్ణ భగవానుని దర్శించుకున్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు: భక్తుల రక్షణ, క్రౌడ్ మేనేజ్‌మెంట్, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు.





**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీసు, టీటీడీ విజిలెన్స్ అధికారుల సంయుక్త పరిశీలన.**

**క్రౌడ్ మేనేజ్‌మెంట్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక.**

**కమాండ్ కంట్రోల్, సబ్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ.**


**తిరుమలలో పరిమిత పార్కింగ్ దృష్ట్యా ప్రైవేట్, ఎల్లో బోర్డు వాహనాల నియంత్రణకు చర్యలు.**


**భక్తులు ఆర్టీసీ ప్రజారవాణా సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి.**

**2,800కు పైగా కెమెరాలతో తిరుమలలో నిరంతర నిఘా.**

**తిరుమల బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 4: నంది పత్రిక**

శ్రీవారి సాలకట్ల మరియు నవరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలకు విచ్చేసే భక్తుల భద్రత, క్రౌడ్ మేనేజ్‌మెంట్ మరియు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మరియు టీటీడీ సివి అండ్ ఎస్ ఓ మురళీకృష్ణ ,వారు సంయుక్తంగా పరిశీలించారు. తిరుమలలోని రింగ్ రోడ్డు, కీలక ట్రాఫిక్ జంక్షన్లు, భక్తుల రాకపోకల మార్గాలు తదితర ప్రాంతాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ..బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నామని, ముఖ్యంగా క్రౌడ్ మేనేజ్‌మెంట్ మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్ పరిధిలో సమర్థవంతమైన సేవలు అందించేందుకు కంట్రోల్ రూమ్‌లు, సబ్ కంట్రోల్ రూమ్‌లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. తిరుమలలో పార్కింగ్ స్థలం పరిమితంగా ఉండటంతో సుమారు 2,500 నుంచి 3,000 వాహనాలకు మాత్రమే పార్కింగ్ అవకాశం ఉందని తెలిపారు. స్థానికులు, టీటీడీ సిబ్బంది, అధికారులు మరియు ఇతర వాహనాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పార్కింగ్‌ను పద్ధతిగా నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో కొన్ని ప్రాంతాలను గుర్తించి ప్రైవేట్, ఎల్లో బోర్డు వాహనాలను అక్కడే నిలిపేలా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.తిరుపతిలో వాహనాలను నిలిపే భక్తులు అక్కడి నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుమలకు చేరుకుని, దర్శనం అనంతరం తిరిగి వెళ్లేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. భక్తులు పోలీసు, టీటీడీ యాజమాన్యానికి సహకరించి ప్రజారవాణా సేవలను వినియోగించుకోవాలని కోరారు.బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడ సేవ సందర్భంగా ద్విచక్ర వాహనాలు, ప్రైవేట్ వాహనాల రాకపోకలకు ఎక్కడి వరకు అనుమతి ఉంటుంది, ఎప్పటి నుంచి పరిమితులు విధిస్తారు అనే అంశాలపై త్వరలో ప్రత్యేకంగా పూర్తి వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఎస్పీ తెలిపారు. పోలీసు, టీటీడీ అధికారులు ఇచ్చే సూచనలను భక్తులు తప్పనిసరిగా పాటించి బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.టీటీడీ సివి అండ్ ఎస్ ఓ మురళీకృష్ణ, మాట్లాడుతూ..శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లా పోలీసు, టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ మరియు ఇంజనీరింగ్ విభాగాల సమన్వయంతో భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భక్తుల క్యూలైన్ల నిర్వహణపై సమీక్షిస్తున్నామని చెప్పారు. తిరుమల వ్యాప్తంగా ప్రస్తుతం 2,800కు పైగా సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించి, ఫేషియల్ రికగ్నిషన్, ఆటోమేటెడ్ అనలిటిక్స్ ద్వారా రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రెజర్ పాయింట్లను ముందుగానే గుర్తించి, అవసరమైన ప్రాంతాల్లో అదనపు కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తిరుమలలో పార్కింగ్ పరిమితంగా ఉన్నందున భక్తులు తమ సొంత వాహనాల కంటే ఆర్టీసీ, ప్రజారవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని కోరారు. టీటీడీ పాలకమండలి చైర్మన్, ఈవో గార్ల సూచనల మేరకు భక్తుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీసుల సహాయ సహకారాలతో అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సంయుక్త పరిశీలనలో తిరుమల ఆదనపు ఎస్పి శ్రీ ఐ రామకృష్ణ మరియు తిరుపతి జిల్లా పోలీసు అధికారులు, టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









# శనివారం ఘనంగా పశ్చిమగోదావరి జిల్లా స్థాయి గురుపూజోత్సవం.

## ఆనంద్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

**భీమవరం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 4, నంది పత్రిక**ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని రేపు (సెప్టెంబర్ 5, శనివారం) ఉదయం 9.00 గంటలకు భీమవరం జె.పి. రోడ్‌లోని ఆనంద్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఓ.వి.ఎస్. అనిల్‌కుమార్ తెలిపారు.భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో, సమాజానికి మంచి పౌరులను అందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం:-** జిల్లా స్థాయిలో విద్యార్థుల విద్యా ప్రగతికి విశేషంగా కృషి చేసిన, ఉత్తమ బోధనా పద్ధతులను అవలంబించిన, పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించనున్నారు. సభాధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు వ్యవహరిస్తారు.

**ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు:-**గురుపూజోత్సవ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి, పార్లమెంట్ సభ్యులు భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు, రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి శ కనుమూరు రఘురామకృష్ణంరాజు తదితరులు పాల్గొననున్నారు.జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి విశిష్ట అతిథిగా హాజరుకానున్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్ప శ్రీ, ఆర్డీవో, విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నారు. జిల్లా స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు

# శ్రీ కృష్ణుని ఆశీసులతో రాష్ట్ర ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసాహరధి

## శ్రీ శ్రీ శ్రీ కృష్ణుని జన్మాష్టమి సందర్భంగా స్వామి వారి ఆలయములో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

## దేవాలయ అభివృద్ధికి తమ సొంత నగదు రూ.50వేలు విరాళం అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు బ్యూరో చీఫ్, సెప్టెంబర్:4 నంది పత్రిక** ఆగిరపల్లి మండలంలో పలు గ్రామల్లో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు రంగ రంగ వైభవంగా జరిగాయి.ముఖ్యంగా ఆగిరపల్లి శోభనాపురం,ఆడివినెక్కలం, వడ్లమాను గ్రామాల్లో స్వామి ఆలయాల్లో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు,గ్రామస్తులు ఆలయ సభ్యులు మంత్రికి ,మేల తాలాలతో ఘనస్వాగతం పలికారు. ఆలయ పెద్దలు స్వామివారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేసారు. ఆలయ కమిటీ సభ్యులు, మంత్రివర్యులను ఘనంగా సత్కరించారు. స్వామివారికి మంత్రివర్యుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో, భక్తులతో కళ కళలాడి,దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఆలయ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు పునాదులు దేవాలయాలు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరపడం ద్వారా సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి ఇలాంటి ఆధ్యాత్మిక సంబరాలు చైతన్యం కలిసివస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రత్యేక పూజలు చేశామన్నారు. రాష్టంలో వర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతో తుల తూగి, సుఖవంతమైన, ఆరోగ్యవంతమైన, జీవితం గడపాలని స్వామివారి కి ప్రార్థించామన్నారు.అనంతరం వేద పండితులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం సభ్యులు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్, వేణు,సతీష్,,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

# ఒకప్పుడు కిరాణా కొట్టు.. ఇప్పుడు కోట్లలో గంజాయి వ్యాపారం

**-లేడీ డాన్ నీతూబాయి నేర చరిత్ర**

గంజాయి లేడీ డాన్ ఎవరీ నీతుబాయి గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఆమె గురించి కొన్ని వివరాలు తెలుసుకుందాం. ఒకప్పుడు గుడుంబా విక్రయం.. ఆ తర్వాత గంజాయి వ్యాపారం.. చిన్న స్థాయిలో మొదలైన దందా క్రమంగా భారీ నెట్‌వర్క్‌గా మారింది. అనేక ప్రాంతాలకు విస్తరించింది. గంజాయి విక్రేతలు, వినియోగదారులకు ఆమె కేంద్రంగా మారింది. అంచెలంచెలుగా ఎదిగింది. ధూల్‌పేట్‌లో కిరాణా దుకాణం ముసుగులో గంజా యి విక్రయాలను ప్రారంభించిన నీతుబాయి.. రూ.కోట్లలో అక్రమ వ్యాపార సామ్రాజ్యానికి డాన్‌గా మారింది. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, డెలివరీ సిబ్బంది లక్ష్యంగా సామ్రాజ్యాన్ని విస్తరించింది. వరుసగా కేసులు నమోదైనా, పలుమార్లు అరెస్టయి నా.. పీడీ యాక్ట్ కింద నిర్బంధించినా.. ఆమె దందా మాత్రం కొనసాగడం గమనార్హం. గంజాయి విక్రయాలతో ప్రారంభించి హవాలా వ్యాపారం దిశగా సాగింది.

ఈ క్రమంలోనే ఈడీ రంగంలోకి దిగింది. నీతుబాయి స్వస్థలం ధూల్‌పేట్ అయినప్పటికీ, ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, డెలివరీ బాయ్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి నానక్‌రామ్ గూడలోని లోథాబస్తీలో చిన్న కిరాణా దుకాణం ప్రారంభించింది. అంగూరిబాయి (అరుణా బాయి)తో పాటు ఒడిశా, ఏపీ సరిహద్దు ప్రాంతాల ద్వారా గంజాయి దిగుమతి చేసుకునేది. కిలో గంజాయిని రూ.8వేలకు కొనుగో లు చేసి 5 గ్రాముల చిన్న పొట్లాలుగా మార్చి, ఒక్కో పొట్లాన్ని రూ.500 కి విక్రయించేది. ఈ లెక్కన కిలోపై రూ. 50 వేల వరకు నికర లాభం ఆర్జించేది. ఆమె కుటుంబం మొత్తం కూడా ఈ అక్రమ వ్యాపారంలో భాగస్వాములే. రోజుకు సగటున రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు అమ్మకాలు జరిగేవని ఎక్సైజ్ అధికారుల దాడుల్లో తేలింది. నీతుబాయిపై 18కి పైగా ఎన్‌డీపీఎస్ కేసులు ఉన్నాయి. గతంలో గచ్చిబౌలి పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. 2024లో 22.6 కిలోల గంజాయి, రూ.22.10



లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నీతుబాయి నేరపూరిత సంపాదనపై ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పీఎంఎల్ఏ చట్టం కింద మనీ లాండరింగ్ కేసులు నమోదు చేసి, నానక్‌రామ్‌గూడలోని ఇంట్లో సోదాలు నిర్వహించింది. గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డి?రస్టిక్ట్ ప్రాంతాల్లో వేలాది మంది ఐటీ ఉద్యోగులు, ఉన్నత ఆదాయ వర్గాలను లక్ష్యంగా చేసుకొని ఆమె వ్యాపారాన్ని విస్తరించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఇక్కడి నైట్‌లైఫ్ కూడా ఇందుకు దోహదం చేసినట్లు చెప్పారు.

# బుల్లెట్ రైలు దీక్షకు మద్దతు తెలిపిన ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు







**-సూర్యాపేట మీదుగా రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్**

**-దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన బిషప్ దుర్గం ప్రభాకర్**

జాతీయ రహదారి 65కు సమాంతరంగా బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట పట్టణంలోని బతుకమ్మ చౌరస్తా వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బిషప్ దుర్గం ప్రభాకర్ దీక్షలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడు తూ.భారతదేశంలో 1853లో రైల్వే వ్యవస్థ ప్రారంభ మైందని, 1947 నాటికి దేశంలో 42 రైల్వే సంస్థలు అభివృద్ధి చెంది పనిచేశాయని గుర్తు చేశారు. 1951లో వాటన్నింటినీ కలిపి భారత రైల్వే వ్యవస్థగా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.దూరప్రాంత ప్రయా ణాలతో పాటు నగరాలు, పట్టణాల పరిధి వరకు రైలు సౌకర్యం అందుబాటులో ఉన్నప్పటికీ సూర్యాపేట జిల్లా ప్రజలకు ఇప్పటికీ రైలు ప్రయాణ సౌకర్యం లేకపోవడం బాధాకరమన్నారు. సూర్యాపేట జిల్లా చుట్టూ ఉన్న హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, జనగామ, వరంగల్ ప్రాంతాలకు వెళ్లి అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రైలు ప్రయాణం చేయాల్సి వస్తోందని తెలిపారు. జిల్లా కేంద్రానికి రైల్వే మార్గం లేకపోవడం రాజకీయ నాయకుల వైఫల్యమని విమర్శించారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ సాధన కోసం జరుగుతున్న పోరాటానికి రోజు రోజు కూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మద్దతు పెరుగుతో ందన్నారు. రైల్వే సాధన సమితి ఆధ్వర్య ంలో జరుగుతున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్ద తు ఉంటుందని ప్రకటించారు.మొదట ప్రకటిం చిన మార్గాన్నే కొనసాగించాలి. సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు వెళ్లేలా తొలుత రూపొందించిన అలైన్‌మెంట్ రూట్ మ్యాప్‌ను మార్చి కొండమల్లేపల్లి, హాలియా, సాగర్ మీదుగా మార్పు చేయడం అన్యా యమని బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. మార్పు చేసిన మార్గాన్ని రద్దు చేసి, తొలుత ప్రకటించిన విధంగానే హైదరాబాద్, చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, నకిరేకల్, సూర్యాపేట జిల్లా, కోదాడ మీదుగా విజయవాడ, చెన్నై వరకు బుల్లెట్ రైలును నడపాలని డిమాండ్ చేశారు.ఈ రైల్వే మార్గం అందు బాటులోకి వస్తే సూర్యాపేట జిల్లా ప్రాంతం విద్య, వైద్యం, వ్యాపార, వాణిజ్య రంగాల్లో గణనీ యంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.హెచ్. శ్యామ్ ప్రసా ద్, ముల్లంగి జాకబ్ రాజు, జలగం జేమ్స్, చింత మనిషే, పి. మా ర్క్, కొండేటి లాజర్, యం. రూబెన్, పంది మార్క్, కొమ్ము హోసన్నా, మామిడి క్రిస్టోఫర్, పిట్టల సామేలు, రెంటాల విజయలక్ష్మి పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు కు నిరసనగా వంట వార్పు



కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వెయ్యి రోజులు అవుతున్న ఎన్నికల ముందు ఇచ్చిన ఏఒక్క హామీలను కూడా నెరవేర్చలేదని నిరసిస్తూ కెసిఆర్ సూచన మేరకు భారత రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా శాఖా అద్వర్యం లో స్థానిక కలెక్టరేట్ ముందు మహిళలు కార్యకర్తలు వంట వార్పు చేస్తూ నిరసన చేపట్టారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గ వచ్చిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ ,కరీం నగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకార్ లు మాట్లా డుతూ ప్రజల అదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్క వికెట్ పడిపోతుందని ,కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్గం లో ఉన్న ఒక ప్రముఖ నాయకురాలు రాజీనామా చేయలేదని బర్త్ రఫ్ చేశారని అన్నారు .కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలసి పని చేసే ఒక స్పష్టమైన విశ్వసాన్ని కోల్పోయిందని అన్నారు కాంగ్రెస్ మంత్రి వర్గం లో ఒక్కరిద్దరే లబ్ది పొందు తున్నారని ,మిగితా మంత్రులు కొంతమంది ఎమ్మెల్యే లు అసంతృప్తి తోనే ఉన్నట్టు కొండా సురేఖ చెప్పిం దని గుర్తు చేశారు .ఈ రాజకీయ పరిణామాలు చూస్తుంటే వచ్చే ఎనిమిది వందల రోజులు కూడా ఈ ప్రభుత్వం ఉండేలా లేదని అన్నారు. ఈ ప్రభు త్వాన్ని నడిపే శక్తి రేవంత్ రెడ్డి రోజు రోజుకు కోల్పో తున్నాడని వ్యాఖ్యానించాడు .ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు నెరవేర్చ లేని హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమైందని ఆరోపించారు .ఇంటర్ ,డిగ్రీ విద్యార్ధ్ధినిలకు స్కూటీ లు ఇస్తామన్న హామీ ఏమైందని ,తయారీ కేంద్రం లో స్కూటీ లో దొరకడం లేదా అని ప్రశ్నించారు ఉద్యోగం లేదని బాధపడుతున్న మహిళలకు ప్రతి నెల మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న ఇరవై ఐదు వందల రూపాయలు ఎంత మందికి ఇచ్చారని ఆరోపించారు బిఆర్ ఎస్ ప్రవేశ పెట్టిన కల్యాణ లక్ష్మి పథకం పోయిందని కాంగ్రెస్ ఇస్తామన్న తులం బంగారం ఎక్కడ ,ఎంత మందికి కొనిఇచ్చారని ప్రశ్నించారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల పై కొంత మంది మంత్రులు ఎమ్మెల్యేలు బాండ్ పేపర్లు సైతం రాసి ఇచ్చారని గుర్తు చేశారు ఆ బాండ్ పేపర్లు అన్ని సజీవ సాక్ష్యాలు గా ఉన్నాయని అన్నారు.




## జన్మదినం సందర్భంగా నిత్యావసర సరుకులు అందజేత




పట్టణంలోని పాలచెట్టు ఏరియా డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి చెందిన చంటి రమేష్, మల్లేశ్వరి దంపతులు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబానికి ఆధారంగా ఉన్న తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందడంతో పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.వృత్తిరీత్యా లేబర్ పనులు చేసుకుంటూ జీవనం సాగించిన ఈ కుటుంబ పరిస్థితిని స్థానికులు,ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ దృష్టికి తీసుకువెళ్లగా దీంతో సొసైటీ సభ్యులు వెంటనే స్పందించి,మహమ్మద్ ఆబిద్ ని సంప్రదించి కుటుంబ పరిస్థితిని వివరించారు.ఈ విషయం తెలుసుకున్న మహమ్మద్ ఆబిద్ తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా ఆ ఇద్దరు పిల్లల కుటుంబానికి నిత్యవసర సరుకులు శుక్రవారం అందజ ేశారు.ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల్ జిల్లా అధ్యక్షు డు నందిపాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ.చంటి రమేష్,మల్లేశ్వరి దంపతుల పిల్లలకు రానున్న రోజుల్లో చదువు విషయంలో గానీ,ఇతర అవసరాల్లో గానీ ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మీ పరిసరాల్లో ఎవరైనా ఆపదలో ఉన్నా లేదా సహాయం అవసరమైనా మా దృష్టికి తీసుకురావాలని మా వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.తన పుట్టిన రోజును వేడుకలకు పరిమితం చేయకుండా సమాజ సేవకు అంకితం చేసి,నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన మహమ్మద్ ఆబిద్ కి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పృధ్వి, మధు,ఎండి.జావిద్ పాషా,శ్రీనివాస్,మామిడి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ పేరుతో ‘ఆధిపత్య’ ప్రచారం హేయం

## డోన్ డీఎస్పీకి ఏపీజేపీఎస్ ఫిర్యాదు

## ఏపీజేపీఎస్ కార్యక్రమానికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) సంపూర్ణ మద్దతు





**కర్నూల్ సిటీ నంది పత్రిక** నంద్యాల జిల్లా,డోన్ లో జర్నలిస్ట్ అక్రిడిటే షన్ పట్ల ఆధిపత్య ధోరణి ప్రచారం హే యమైన చర్య అని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) వ్యవస్థాపక అధ్య క్షు లు నీలం సత్యనా రాయణ, గౌరవాధ్యక్షు లు పి.యూసుఫ్ ఖాన్ లు శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు.ఈ నేపథ్యంలో ఏపీజేపీఎస్ తీసుకున్న నిర్ణయం సరైందని అన్నారు.కావున ఏపీజేపీఎస్ కార్యక్రమా నికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజె ఎఫ్) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.జర్నలిజం అంటే రాజకీయ సంస్థలు కాదు.మా పార్టీ గొప్ప...మా పార్టీ గొప్ప అని చెప్పుకుంటూ తిరగడానికి అ న్నారు.జర్నలిజం ప్రజలకు,ప్రభుత్వాల కు మధ్య వారధిగా పనిచేయాలన్నారు. కేంద్ర సమాచార శాఖ అనుమతులు కలి గిన ప్రతి సంస్థ జర్నలిజం అర్హత కలిగి ఉంటుందన్నారు.ఈ మధ్యకాలంలో కొం దరు స్వార్ధపరులు జర్నలిస్ట్ ల మధ్య ఐ కృత చీల్చడానికి ఇలాంటి కుట్రలు ప్రద ర్శిస్తున్నట్లు తెలుస్తోందన్నారు.అలాంటి కుట్రలు తిప్పికొట్టడానికి జర్నలిస్ట్ సమా జం సిద్ధంగా ఉంటుందన్నారు.ఈ ఘటన పై ఏపీజేపీఎస్ కార్యక్రమంను అభినంది స్తున్నట్లు వారు తెలిపారు.జర్నలిస్ట్ సమ స్యల పట్ల చిత్త శు ద్ధితో కృషి చేసే జర్నలి స్ట సంఘాలకు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) సహకారం అందిస్తుందని వారు తెలిపారు.

# ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ

దస్తురాబాద్ మండలంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు విజయవంతం చేసుకున్న సందర్భంగా మండల అధ్యక్షులు రామడుగు రమేష్ రావు ఆధ్వర్యంలో మండలంలోని బుట్టాపూర్ గ్రామం పోచమ్మ దేవాలయం నుండి దస్తురాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఆ తరువాత పార్టీ కార్యాల యం ముందు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని టపాకాయలు కాల్చి, డాన్స్ లు చేశారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల అధ్యక్షులు రామడుగు రమేష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటితో 1000 రోజులు పూర్తి చేసుకున్నది. ఈ ప్రభుత్వం ఎన్నో మంచి మంచి పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు.అందులో రైతులకు 2 లక్షల రుణమాఫీ, ప్రతి పంటకు రైతు భరోసా. సన్నరకం వడ్లకు బోనస్. 10 లక్షల రైతు భీమా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం(మహాలక్ష్మి), కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు. ప్రతి ఇంటికి సన్న బియ్యం, ప్రతి ఇంటికి ఉచిత కరెంటు(గృహలక్ష్మి), ప్రతి ఇంటికి కొత్త రేషన్ కార్డు. 500 లకే సిలిండర్ మొదలగు మరెన్నో పథకాలను విజయ వంతంగా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ లు, ఉప సర్పంచ్‌లు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ లు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమా నులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com